## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:342 | మంగళవారం , జూలై 15, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

# 16న జరిగే సమావేశంపై కసరత్తు



హైదరాబాద్,జులై14:
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు- గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



నల్లగొండ,జులై14:
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2లో..

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

### ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

» వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
» పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



ఖమ్మం,జూలై14:
కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు.

మిగతాద్ది 2 లో

## నాణ్యమైన మద్యం విక్రయాలే జరగాలి: సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: పేదల జేబులు గుల్లయి.. ఆరోగ్యం దెబ్బతినకుండా నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్త విధానంతో మద్యం అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలను నిలిపివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో అబ్కారీశాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు. 2లో

## అవకాశాల కోసం నేనెప్పుడూ పరుగెత్తలేదు: అశోక్‌గజపతిరాజు



విజయనగరం: అవకాశాల కోసం తానెప్పుడూ పరుగెత్తలేదని తెదేపా సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. అవకాశాలు వచ్చిప్పుడు బాధ్యతగా స్వీకరించానని చెప్పారు. గవర్నర్‌గా తన పేరును సీఎం చంద్రబాబు సిఫార్సు చేయడం ఆనందంగా ఉందన్నారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిని నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2లో

## అత్తింటి వేధింపులు భరించలేక డెంటిస్ట్ ఆత్మహత్య



హసన్‌పర్తి:
అత్తింటి వేధింపులు భరించలేక ఓ దంత వైద్యురాలు (డెంటిస్ట్) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా కమలాపూర్ మండలం మంగపేటకు చెందిన వైద్యుడు సృజన్‌తో వరంగల్‌కు చెందిన డెంటిస్ట్ ప్రత్యూషకు 2017లో వివాహమైంది.

మిగతాది 2లో

## ఇంట్లో అస్థిపంజరం.. నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో కలకలం



హైదరాబాద్:
నగరంలోని ఓ ఇంట్లో మనిషి అస్థిపంజరం ఉండటం కలకలం రేపింది. హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం కౌంటర్




హైదరాబాద్:
తెలంగాణ బీజేపీ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు పొన్నం కౌంటరిచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆయనే ఆపుతున్నారని ఘాటు విమర్శలు చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్. గుడ్డకు వెంట్రుక కట్టే పని పెట్టుకోవద్దని బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నాం. బీజేపీ నేతలు అరవింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్, కృష్ణయ్య గారు బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని కోరుతున్నాం. తెలంగాణ కుల గణన విప్లవాత్మక నిర్ణయమని స్వయానా వారణాసి ప్రజా ప్రతినిధి (ఆర్ఎస్ఎస్)నేత నాతో అన్నారు. బీజేపీ నేతలు దుర్బుద్ధిని వీడండి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. అంతకంటే ముందు ఇచ్చిన హామీ మేరకు స్పష్టమైన విధానంతో కుల సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం తీసుకొచ్చాం.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం , జూలై 15, 2025

# సంపాదకీయం

## శతజయంతి ఉత్సవాల సందడేదీ




తెలుగు మాట వినిపిస్తేనే ఒంటిపై తేళ్ళు పాకినట్లుగా వ్యవహరించిన మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ను ముక్కుసూటిగా "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని" అని ధిక్కరించినవాడు దాశరథి! "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్" అని గురజాడ చెప్పిన స్థాయిలో%-% "ఘోర గహనాటడవులన్ వడగొట్టి, మంచి మాగాణములన్ సృజించి, యముకల్ నుసి చేసి, పొలాలు దున్ని, భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే, తెలంగాణ రైతుదే" అన్నాడు. "ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని ముష్కర నవాబును ఎదిరించిన కవికి ఎన్ని గుండెలు ఉండాలి. అలాంటి ప్రజాకవి దాశరథి శతజయంతి ఈ నెల 22వ తేదీన జరగనున్నది. హైదరాబాద్ రాజ్యాన్ని పాలించిన కుటిలమైన రాజుపై క్షేత్రంలో నిలబడి, సామాజిక ఆర్థిక అంశాలు ప్రస్తావిస్తూ, జనసామాన్యాన్ని చైతన్యపరుస్తూ, విప్లవాత్మకంగా పోరాటం చేసిన కవులు తెలుగు సాహితీలోకంలో దాశరథి మినహా మరొకరు లేరు. నిజాం రాజు దుష్టపాలనను ఎత్తిచూపుతూ కవితలు చెప్పటం ఏదో ఒక ఎయిర్ కండీషన్డ్ గదిలో కూర్చుని సినిమా పాటలు రాసినంత, కార్యాచరణ చేతగానివారు శ్రీరంగనీతులు బోధించినంత సులభం కాదు.

దాశరథి కవితలోని చరణం %-% "నా తెలంగాణ కోటిరత్నాల వీణ" అన్నది తెలంగాణ రాష్ట్ర పోరాటవీరులకు నినాదమైందన్న విషయం విస్మరించరానిది. అది ఏకవాక్యమైనా ప్రత్యేకమైనది, పసందైనది, పండిన కవితకు పరాకాష్ఠ అయింది. కాబట్టి గత ప్రభుత్వం ఆయన స్మృతిని గౌరవించక తప్పలేదు. అయితే ఏటేటా ఆయన స్మారకార్థం ఒక వర్ధమాన కవికి పురస్కారం ప్రదానం చేసినంత మాత్రాన ఆయన టిఆర్ఎస్ పార్టీ చెందినవాడైపోడు! పైగా కేసీఆర్ నిజాంను దేవుడులా కొలిస్తే, దాశరథి నిజాంను 'పిశాచి'గా అభివర్ణిస్తూ తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన దేశాభిమాని, ఆత్మాభిమాని మరి.

వాస్తవానికి దాశరథి ఒక జాతీయకవి. కాబట్టే జలగం వెంగళరావు హయాంలో వారిని ఆస్థానకవిగా నియమించి గౌరవించారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్.టి. రామారావు అర్థాతరంగా ఆయనను ఆ పదవి నుంచి తొలగించారు. అసలు దాశరథి ఎవరో, ఏమిటో ప్రభుత్వాధినేత అర్థం చేసుకుని ఉంటే, ఆయనకు మరొక పదవి కట్టబెట్టి ఆస్థాన కవి పదవి రద్దు చేసేవాడు. ఇలా ఆస్థాన పదవులను నియమించే సంప్రదాయం బ్రిటన్‌లో మూడు వందల సంవత్సరాలుగా కొనసాగుతున్నది. అక్కడ రాజరికం ఉన్నప్పుడూ ఉంది, ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాతా ఉంది. ఆస్థాన కవి పదవి ప్రజాస్వామ్య విరుద్ధమని, రాచమర్యాద అని ఎవరైనా అంటే అంతకన్నా అజ్ఞానం ఉండదు. రెండు వందల సంవత్సరాల పైచిలుకుగా ప్రజాస్వామ్యంగా వర్ధిల్లుతున్న అమెరికా సంయుక్త రాష్ట్రాలలో%-% దాశరథి ఆస్థానకవిగా కొనసాగిన సమయంలోనే%-% 19 రాష్ట్రాలలో ఆస్థానకవులు ఉన్నారు. సోషలిస్టు దేశాలలో చూస్తే%-% తజికిస్తాన్ రాష్ట్రానికి మిర్జో తుర్సునజోదా ఆస్థానకవి. ఇలా ఎన్నో ఉదాహరణలను చూపించవచ్చు.

జాతీయ కవి స్థాయికి అర్హత గల కవిత్వం ఎంతో రాశారు దాశరథి. స్వాతంత్ర్య సమరగీతాలు, జయభారతీ అంటూ దేశభక్తి పొంగిపొర్లే పద్యాలు రాసారు. "జండా ఒక్కటె మూడు వన్నెలదిబీ దేశంబొక్కటే భారతాఖండాసేతు హిమాచలోర్వరబీ కవీట్కాండమ్ములోనన్ రవీంద్రుండొక్కండె కవీంద్రుండుబీ ఊర్జిత జగద్యుద్ధాలలో శాంతికోదండోద్యద్విజయుండు గాంధి ఒకడే, తల్లీ! మహాభారతీ!" అని శిలాక్షరాల్లాంటి పద్యాలెన్నో పాడారు. అందుకే ఆ రోజుల్లో విజ్ఞులైన రాజకీయవేత్తలు %-% సర్వేపల్లి రాధాకృష్ణన్, బూర్గుల రామకృష్ణరావు, పి.వి. నరసింహారావు, బెజవాడ గోపాలరెడ్డి, మర్రి చెన్నారెడ్డి లాంటి వారు మహానుభావులు దాశరథిని ఎంతో అభిమానించారు, గౌరవించారు.

పశ్చిమబెంగాల్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో మంత్రులకే కాదు శాసనసభ్యులకు కూడా వారి మాతృభాష పట్ల, సాహిత్యం పట్ల, సంస్కృతి పట్ల అపారమైన అభిమానం. బెంగాలీలు జాతీయకవిగా గౌరవించే రవీంద్రనాథ్ ఠాగూర్‌కు, తమిళులు దేశీ కవిగా నెత్తిన పెట్టుకొనే సుబ్రహ్మణ్యభారతికి, కన్నడిగులు రాష్ట్రకవిగా కొలిచే కె.వి. పుట్టప్పలకు ఏమాత్రం తీసిపోకుండా జగత్ కళ్యాణం కోసం అచంచల విశ్వా సంతో దేశభక్తి గీతాలను, అక్షర లక్షలు చేసే అభ్యుదయ కవితలను, ఏ ఇజాల జోలికి పోకుండా మానవతా దృష్టితో పలికిన వైతాళికుడు దాశరథి. అదేమి విచిత్రమోగాని తెలంగాణ లోని రాజకీయనాయకులకు ఆ పరంపర సంక్రమించలేదు.

దాశరథి శతజయంతి ఉత్సవాలు తెలంగాణలోని ప్రతిజిల్లాలో ఘనంగా, స్ఫూర్తి దాయకంగా నిర్వహించవలసిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కిమ్మనకుండా కూర్చోవడం విచారకరం. తెలంగాణకు పేరుకు సాహిత్య అకాడమీ, సాంస్కృతికశాఖ ఉన్నాయి. కాని ఇలాంటి అంశాలలో అవి అంటీముట్టనట్టుగా ఉన్నాయి. వాస్తవానికి ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాహిత్య అకాడమీకి రాష్ట్రమంతా వెతికినా సరైన అధ్యక్షుడు దొరకకపోవడం గమనించదగినది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వానికి కనీసం సాంస్కృతిక సలహాదారు ఒకరు ఉన్నా గుడ్డికన్నా మెల్లలా ఉండేది.

ఈమధ్యే దక్షిణ భారత దేశంలోనే తొలుదొలుత జానపద సాహిత్యంపై పరిశోధన చేసి విశ్వవిద్యాలయాల్లో జానపద వాఙ్మయ, కళల ప్రవేశానికి ఆద్యుడైన బిరుదురాజు రామరాజు శతజయంతి జరిగింది. అంతకుముందు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో ఎంతగానో కృషిచేసిన దివాకర్ల వెంకట అవధాని శతజయంతి జరిగింది. ఇప్పుడు తెలంగాణ మహాకవి దాశరథి శతజయంతి వచ్చింది. శతజయంతి ఉత్సవాలను ఘనంగా, స్ఫూర్తిదాయకంగా నిర్వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏమీ పట్టనట్టు మీనమేషాలు లెక్కిస్తే కేంద్రసాహిత్య అకాడమీ రంగంలోకి దిగడం సంతోషమే. కానీ, వారు ఈ జయంతి ఉత్సవాలను "క్లాస్‌రూమ్" స్థాయి కార్యక్రమాలుగా చేసేసి, చేతులు దులుపుకోవడం తెలుగువారిని ఒకసారి ఆలోచించుకోవడానికి దోహదం చేసింది. ఈ దశ లోనూ మహాకవి దాశరథి శతజయంతి ఉత్సవాలు నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం క్రియాశూన్యంగా వ్యవహరిస్తున్నది. ఇంతకూ మన కాలం మహాకవి దాశరథి శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వం జరపకుంటే జరగవా?

## ఇంట్లో అస్థిపంజరం.. నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో కలకలం

మొదటి పేజీ తరువాయి

దీంతో సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఏడేళ్లుగా ఆ ఇంటిలో ఎవరూ లేరని.. యజమాని విదేశాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. అస్థిపంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఇటీవల ఓ యువకుడు శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిలోకి వెళ్లినట్లు సమాచారం. లోపల అస్థిపంజరాన్ని వీడియోలో రికార్డు చేశాడని.. అది వైరల్ కావడంతో యువకుడిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బాల్ ఆ ఇంట్లో పడటంతో తీసుకునేందుకు వెళ్లానని యువకుడు తెలిపినట్లు సమాచారం.

## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు–, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు–కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు–కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు– జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేక డెంటిస్ట్ ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

పెళ్లి సమయంలో వరుడికి రూ.30లక్షల కట్నం, 30 తులాల బంగారం, ఖరీదైన కారు ఇచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. కొంతకాలం హైదరాబాద్‌లో ఉన్న ఈ కుటుంబం.. గతేడాది హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది.కొన్నాళ్ల క్రితం సృజన్‌కు హనుమకొండకు చెందిన ఓ యువతితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడమేకాకుండా భార్య ప్రత్యూషను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అత్తమామలు కూడా వారి కుమారుడికే మద్దతుగా నిలుస్తూ కోడల్ని వేధించారు. దీంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష ఆదివారం భర్త ఇంట్లో ఉండగానే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన భర్త, స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. అయితే, ప్రత్యూష ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమె తల్లిదండ్రులు హసన్‌పర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రత్యూషది ఆత్మహత్య కాదని.. భర్త, అత్తమామలు చిత్రహింసలకు గురిచేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సృజన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం కౌంటర్

మొదటి పేజీ తరువాయి



చట్టం 3, 4 ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. బీజేపీ లక్ష్మణ్ అసహనంతో మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు మీరే ఆపారు. చట్టపరమైన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందుకు తీసుకెళ్తున్నాం. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడకండి. బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు చిత్త శుద్ధి ఉంది. రాష్ట్రపతి ఆమోదం పొందించి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రాన్ని ఒప్పించండి. ఫ్యూడల్ సిద్ధాంతాలతో అడ్డుపడకండి. బిల్లు చట్టబద్ధత కోసం సీఎం రేవంత్, మంత్రులందరం సిద్ధంగా ఉన్నాం.. మీ నాయకులను తీసుకుని రండి ఢిల్లీకి వెళ్దాం.

బీఆర్ఎస్ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి బీసీలకు ఇవ్వలేరా?. ఆర్డినెన్సు తీసుకొచ్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే.. దొంగ దొంగ అంటూ డ్రామాలు చేస్తున్నారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 50 శాతం ఎత్తేసినపుడు.. బీసీ రిజర్వేషన్లు ఎందుకు సాకారం కాదు అని ప్రశ్నిస్తున్నా. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ అయినా సరే గెలిచేది బీసీ అభ్యర్థి అనే విషయం మరిచిపోకూడదు. బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాల్సిందిగా అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## నాణ్యమైన మద్యం విక్రయాలే జరగాలి: సీఎం చంద్రబాబు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్లు విక్రయాలు రాష్ట్రంలో జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు. 2014–19 మధ్య అమలైన మద్యం పాలసీ, గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం పాలసీ విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీతో రెవెన్యూ పెరిగిందన్నారు.

నూతన మద్యం పాలసీ అమలు తర్వాత గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి రూ. 100 వరకు ధరలు తగ్గినట్టు అధికారులు సీఎంకు వివరించారు. మద్యం ద్వారా దోపిడీ ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న 30 ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఆబ్కారీ శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. డిస్టిలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకు వాహనాల కదలికలపై రియల్ టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేసుకోవాలన్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## అవకాశాల కోసం నేనెప్పుడూ పరుగెత్తలేదు: అశోక్‌గజపతిరాజు

మొదటి పేజీ తరువాయి



**గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతిరాజు**

"ఈ నియామకంతో తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత నాపై ఉంది. ఓటమితో నిరుత్సాహ పడనక్కర్లేదు.. దాని నుంచి పాఠాలు నేర్చుకుని మరింత ఉన్నతంగా ముందుకు వెళ్లొచ్చు. గోవా అంటే ప్రియ మిత్రుడు మనోహర్ పారికర్ గుర్తొస్తారు. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో అమ్మాయిలకూ చదివే అవకాశం కల్పించాలని ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు కోరాను. దేశానికి సేవ చేసే అవకాశం మరోసారి లభించడం ఆనందంగా ఉంది. అభినందనలు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని అశోక్ గజపతిరాజు అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు. కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా



2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు – కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు. తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు– ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు – మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు.

దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కవిత మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కవితపై విచారణ చేస్తామని గుత్తా సుఖేందర్‌రెడ్డి తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కవిత బీసీ వాదంపై దాడి చేస్తోందని ఆక్షేపించారు. కవితకి అధికారం పోయినా అహంకారం తగ్గడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కవిత చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని తీన్మార్ మల్లన్న ప్రశ్నల వర్షం కురిపించారు.

# సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ మాక్ ఎలక్షన్స్




- స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు

జనసముద్రం న్యూస్ జులై 15
ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ నందు మాక్ ఎలక్షన్స్ కార్యక్రమం శనివారం రోజు నిర్వహించి స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఈ మాక్ ఎలక్షన్స్ ద్వారా లీడర్షిప్ క్వాలిటీస్ గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ ఎలక్షన్స్ ఎలా జరుగుతాయి సంపూర్ణ అవగాహన కల్పించే విధంగా మాక్ ఎలక్షన్స్ నిర్వహించామని ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎలక్షన్స్ అంటే ఎన్నికల ప్రక్రియను అనుకరించే ఒక రకమైన శిక్షణ లేదా డ్రిల్, దీనిలో నిజమైన ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని అభ్యసిస్తారు. దీని ద్వారా ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల నియమాలు నిబంధనల గురించి తెలుసుకుంటారు, మాక్ ఎలక్షన్స్ నిజమైన ఎన్నికల వాతావరణాన్ని అనుకరిస్తూ నిర్వహించే ఒక శిక్షణ కార్యక్రమం. ఇందులో భాగంగా, ఓటర్లు తమ ఓటు హక్కును ఈ ప్రక్రియ ద్వారా ఎన్నికల ప్రాముఖ్యతను, ఓటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది అని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు అందరు కూడా ఇందులో పాల్గొని వారి ఓటు హక్కు వినియోగించుకుని ఎస్ పి ఎల్ గా శశివర్ధన్ ఏఎస్పిఎల్ గా కారుణ్య సేతును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, సరిత,మమత, కవిత, శ్వేత, అనూష, రాజేశ్వరి, లావణ్య, సురేష్ పాల్గొన్నారు.




# సోలార్ సిసి కెమెరా అందజేసిన కాంగ్రెస్ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్..




జనసముద్రం న్యూస్ జులై 15 వీణవంక

వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ.. నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలను, గ్రామ గ్రామాన అనుకోని ప్రమాదాలు, దొంగతనాలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు, దొంగలను పట్టుకునేందుకు, నిఘా నేత్రాలు, ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ, ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేయకుతుందన్నారు. సోలార్ సిసి కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్ కు ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల నడుమ మర్రి ప్రియరాగా రెడ్డి జన్మదిన వేడుకలు..




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15

మహబూబాబాద్: పట్టణ పరిధిలో బంధు, మిత్రులతో ఆనందంగా.. అట్టహాసంగా వేలాది డబ్బులు ఖర్చు పెట్టి పుట్టిన రోజులు వేడుకలు జరుపుకుంటున్న వేళ..సింగపూర్ లో నివాసముంటున్న మర్రి ప్రియరాగ రెడ్డి తన పుట్టిన గడ్డపై అనాథాశ్రమంలో సోమవారం నిర్వహించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ సెక్రెటరీ అయిన పరకాల రవీందర్ రెడ్డి తన కూతురు ప్రియరాగ రెడ్డి కోరిక మేరకు మానుకోట దైవకృప అనాథాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు చేపట్టారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బానోత్ వీరన్న అధ్యక్షతన అనాథ పిల్లల మధ్య కేక్ ను సీనియర్ లయన్స్ క్లబ్ బాధ్యులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, యాళ్ల మురళీధర్ రెడ్డి కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ వీరన్న మాట్లాడుతూ .. ఎన్ఆర్ఐగా ఉన్న ప్రియరాగ రెడ్డి తన ప్రతి పుట్టిన రోజును ఇలా అనాథ పిల్లల మధ్య జరుపుకోవాలని నిర్ణయించడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు ఎందరో బంధుమిత్రులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు లేని అనాథల మీద ప్రత్యేక మమకారంతో వారి నడుమ వేడుక జరుపుకోని వారికి ఒకపూట మంచి భోజనం, పండ్లు, స్వీట్లు అందించేదానిలో ఉండే ఆనందం మాటల్లో చెప్పలేనిదన్నారు. తమ, తమ పిల్లల పుట్టిన, పెళ్లి రోజులు ఇలాంటి శరణాలయాల్లో జరుపుకునేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిల్లలతోపాటు వారు భోజనాలు చేసి ఎందరికో స్ఫూర్తి నింపారు. ఇంకా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాలె కాశీనాథ్, సాదుల సురేష్ బాబు, పారుపల్లి (ఆల్టెక్) రమేశ్, అనుమాల సిద్దార్థ, అనాథాశ్రమం నిర్వాహకులు లోకేష్, పరకాల ఉపేందర్ రెడ్డి, బవిరిశెట్టి శ్రీనివాస్, జర్నలిస్టులు ఎం. ఏ. ఫయీజ్, చిర్రగోని ఉదయ్ ధీర్,నగేష్ గౌడ్, శెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హామీ తో పేదోడి సొంత ఇంటి కలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు... సూరం శెట్టి కిషోర్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 14,

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సౌజన్యంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో శంకుస్థాపన చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాదయాత్రలో భట్టి విక్రమార్క గారు ఇల్లు లేని కుటుంబాలను సందర్శించి వారికి ఇచ్చిన హామీలను భాగంగా ఈరోజు పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరిస్తుండడం అనేది నిజంగా అభినందనీయం ,ఇది పండుగలాంటి వాతావరణం అని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో అధికారులు ,హౌసింగ్ ఏఈ అక్తర్ పంచాయతీ సెక్రెటరీ ,ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు రొంపిమల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ షేక్ మదార్ సాహెబ్ గూడూరు సత్యనారాయణ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన



- ఎమ్మెల్యే సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ డా భూక్యా ఉమా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 15

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుడు గుంజే హనుమంతు గుండెపోటుతో నిన్న రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్ వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. తెలంగాణ ఉద్యమంలో హనుమంతు చేసిన పోరాటాలు జిల్లా సాధించడంలో చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్, పట్టణ నాయకులు మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 700సంవత్సరాల మహాశివుడి ఆలయ పురోగతికి నాగన్న యాదవ్ ముందడుగు..





- రాజోలు గ్రామంలో అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న మేకల నాగన్న యాదవ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 15

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గ్రామం రాజోల లో పురాతనమైనటువంటి సుమారు 700 సంవత్సరాల క్రితం కాకతీయులు రాయితోకట్టిన పురాతనమైనటువంటి పరమశివుడి దేవాలయం శిథిలావస్థలో ఉన్న సంగతి మనందరికీ తెలిసినదే,శివాలయ వీధిలో ఉన్న భక్తులందరూ ఆలయ పరిస్థితి ని,మేకల నాగన్న దృష్టికి తీసుకురాగా వారు స్వయంగా శివాలయ దేవాలయానికి వచ్చి, భక్తులతో మాట్లాడి శివాలయాన్ని సందర్శించి,సొంత ఖర్చులతో జెసిబి తో శివాలయం మొత్తాన్ని శుభ్రం చేపిస్తానని బాధ్యత తీసుకోవడం జరిగింది,అన్నమాట ప్రకారం ఈరోజు సోమవారం రోజున బాగు చేయించిన నాగన్న.. మాట ఇచ్చిన వెంటనే అమలు చేసే చూపించే వ్యక్తి మా నాగన్న అంటున్న ప్రజలు, ప్రజలు ఆనందంతో శివుని ఆశీస్సులు మరియు గ్రామ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉంటాయని, గ్రామ ప్రజలు అన్నారు.అలాగే పురాతమైన దేవాలయాన్ని బాగు చేయించి,అంగురంగు వైభవంగా శివాలయం ప్రత్యేక పూజలు అందుకోవాలని ప్రజలు అన్నారు, మాటేస్తే మాట తప్పని నైజం మా మేకల నాగన్న అని కాలనీ వాసులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు,ఊరు అభివృద్ధికి నా సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మేకల నాగన్న అని చెప్పారు.

# జీవో నెంబర్ 49ను రద్దు చేయాలి పిఓ కుష్బూ గుప్తకు వినతి పత్రం అందజేసిన తుడుం దెబ్బ నాయకులు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 15

జీవో నెంబర్ 49 రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు ఉట్నూర్ ఐటీడీఏ పిఓ కుష్బూ గుప్తకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గోడం గణేష్ పూర్క బాపూరావు మాట్లాడుతూ జీవో 49 తో ఆదివాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. జిల్లాలో 339 గ్రామాలు టైగర్ కారిడారిగా మార్చి కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. టైగర్ కారిడారిగా మారితే 29 గ్రామపంచాయతీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ముఖ్యంగా మండలంలోని గుండాల మంగి. ఎర్రబండ. గీసిగూడ. ఎర్రబండ. పంగడి మాదార. గ్రామాల తుడిచిపెట్టుకుపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 49 జీవన రద్దు చేయాలని తెలిపారు లేకుంటే ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు మేస్రామ్ నాగనాథ్. తొడసం నాగోరావు. పేందోర్ దేవరావు . తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



- ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 15

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలో బస్టాండు నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు 500 మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.. అనంతరం తొర్రూర్ ఆర్డీవో గణేష్ కు వినతిపత్రం అందజేశారు... అనంతరం ఆయన మాట్లాడుతూ... గత మూడు నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు ఎండి అమీర్, మహేష్ మండల నాయకులు అక్షయ, వినిత, ఆకాష్ ,మహేష్ ప్రవీణ్ ,యాకన్న తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు కురువాలని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామికి జలాభిషేకం





- బతుకమ్మ,చుట్టూ కాముడు ఆట పాటతో వరుణ దేవుణ్ణి పిలుస్తున్న మహిళలు

యాదాద్రి భువనగిరి (జులై.15) జనసముద్రం న్యూస్

యాదగిరిగుట్ట మండల పరిధిలోని చోల్లేరు గ్రామంలో వర్షాలు కురువాలని వరుణ దేవుని కటాక్షం చోల్లేరు పై ఉండాలని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామికి జలాభిషేకం చేసి వర్షాలు రావాలని మొక్కులు మొక్కుకున్నారు.అనంతరం చుట్టూ కాముడు,బతుకమ్మ ఆట పాటలతో వరుణ దేవుణ్ణి పిలిచారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తోటకూర అనురాధ,మాజీ సర్పంచ్ తోటకూర బీరయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొక్కలకొండ అరుణ,కురుమ సంఘం అధ్యక్షులు తోటకూర యాదయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్,టీడీపీ గ్రామశాఖ అధ్యక్షలు బద్దెగళ్ల భిక్షపతి,మాజీ వార్డు సభ్యులు చిన్నం శ్రీకాంత్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఈదులగంటే శ్రీశైలం,మాజీ వార్డు సభ్యురాలు లావణ్య, మల్లయ్య, భిక్షపతి, కృష్ణవేణి, ఇందిరమ్మ, వసంత, కళమ్మ, సరస్వతి, రమ్య, ఆరె మంజుల, ఆరె కల్పన తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్

మంగళవారం , జూలై 15, 2025

## తొర్రూరు, మరిపెడ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి రాథోడ్**

**మహబూబాబాద్ , జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 15**



మహాబూబాబాద్ జిల్లా తొర్రూరు/ మరిపెడ మండలాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ తొర్రూర్ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుప్రీత, గణేశ్ దయాగ్నొస్టిక్ సెంటర్, నిర్మల హాస్పిటల్, పద్మావతి హాస్పిటల్ మొదలగు ఆసుపత్రులను తనిఖీ చేసి రికార్డు ల నిర్వహణ సరిగా లేని ఆసుపత్రుల పైన అసహనం వ్యక్తం చేస్తూ అట్టి ఆసుపత్రులకు నోటీసులు జారీ చేస్తామని ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచేయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరిపెడ బంగ్లాలోని మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, అంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అసహనం వ్యక్తం చేస్తూ మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కేవలము ప్రథమ చికిత్స ను మాత్రమే చేయాలని, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు, మాత్రలు ఇవ్వరాదని, ఐ వి ఫ్లూయిడ్స్ పెట్టరాదని, పేరు ముందు డాక్టర్ అని రాసుకో రాదని, అర్హత కి మించి వైద్యం చేయరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన నాట్య కళామండలి హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో గుంటి పిచ్చయ్య గారికి శాల్వా పూలమాలలతో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ జూలై 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అల్వాల రవికుమార్**





స్పందన నాట్య కళామండలి హుజూన గర్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం. పౌరాణిక జానపద చరిత్ర మక సాంఘిక నాటికలు నాటకాలు ఏకపాత్రాభినయాలు నుత్య రూపకాలు నుత్యాలు అనేక ప్రదేశాలలో ప్రదర్శించి అవార్డులు రివార్డులు పొంది పేరు ప్రఖ్యాతలు గడించి ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతగా నిలిచిన సూర్యాపేట జిల్లా హుజూనగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు స్పందన నాట్య కళామండలి పుష్ప కిరీటం శాలువా మెడల్ సీల్డ్ సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సభ ప్రారంభకులుగా ధూళిపాళ్ల రామకృష్ణ ప్రసాద్ సభ అధ్యక్షులుగా కొట్టి రామయ్య ప్రార్థన గీతం గోకన పోయిన వెంకటేశ్వర్లు జ్యోతి ప్రకాశం ను పన్నీరు మల్లికార్జునరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐ చలమంద రాజు ఏఎస్ఐ బలరాం రెడ్డి ప్రముఖ కళాకారులు కంబాల శ్రీనివాస్ ధరమూరి వెంకటేశ్వర్లు దొంతగాని సత్యనారాయణ గోపు సెలినమ్మ సోమ గాని రామన్న ,కోలా శ్రీనివాస్, చి లకరాజు లింగయ్య ,కొట్టు రాము వేల్పుల మోస ,ఇందిరాల శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ రావడం హుజూన గర్ నియోజకవర్గానికి తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేశారు

## మంచిగా చదువుకొని సమాజంలో రాణించాలి

- **జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గంగారాం**
- **జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ**

**జన సముద్రం న్యూస్ బిజినాపల్లి మండలం జూలై 14**



మంచిగా చదివి సమాజంలో గౌరవించబడాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గంగారాం, హిందీ పండిత్ కందుకూరి అశోక్ కుమార్లు అన్నారు. బిజినపల్లి మండలం గంగారం ఉన్నత పాఠశాల పరిధిలోని తండాల ప్రాథమిక పాఠశాలతో పాటు స్థానిక ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ పాఠశాలల పేద విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ వారి సౌజన్యంతో సోమవారం ఉచితంగా నోట్ పుస్తకాలను 400 మంది విద్యార్థులకు అందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ గంగారం పాఠశాల హిందీ పండిత్ కందుకూరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంగారం కాంప్లెక్ హెడ్ మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు కాబట్టి రెడ్ క్రాస్ లాంటి సంస్థల సహకారం అందిపుచ్చుకొని ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం పట్ల అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాలు రాజారాం ప్రకాశ్, రత్నశేఖర్ మహమ్మద్ రాజప్పకోములయ్య శ్రీకాంత్ పీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి గౌడ్ హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు మత్తు పదార్థాలు సేవిస్తే కఠిన చర్యలు





నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి లాంటి వాటిని సేవిస్తే వారి సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం హుజురాబాద్ పోలీసులు పై అధికారుల ఆదేశాల మేరకు సోమవారం రోజు హుజురాబాద్ టౌన్ సిఐ శ్రీ కరుణాకర్ హుజూరాబాద్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా గంజాయి మరియు మత్తు పదార్థాలు సేవిస్తున్నారని మరియు అమ్ముతున్నారని అనుమానంతో రద్దీ ఉండే ప్రదేశాలలో తనిఖీ చేయాలనే ఉద్దేశంతో కరీంనగర్ నుండి స్పెషల్ టీం ను తీసుకువచ్చి దానితోపాటు డాగ్స్ స్క్వాడ్ లతో అనుమానిత ప్రదేశాలను మరియు బస్టాండ్, కొన్ని సూపర్ మార్కెట్లను మరియు అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసి అక్కడ గల ప్రజలకు అవగాహన కలిగిస్తూ నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి లాంటి వాటిని సేవిస్తే వారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని ,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపినారు.. ఎవరైనా హుజురాబాద్ పట్టణ మండల పరిధిలో మత్తు పదార్థాలను రవాణా చేసిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినైనది. ఇట్టి తనిఖీలలో ఇన్స్పెక్టర్ ఎస్ఐ రాధా కిషన్, మరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఐ కి సన్మానం చేసిన దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జనసముద్రం న్యూస్ జూలై 14 ఇల్లందకుంట**



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం యొక్క మెమొంటోను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఎస్ ఐ తో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తమరి దృష్టికి వచ్చినవి పరిష్కరించాలని శాంతి భద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులకు తగిన సూచనలు చేయాలని అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి,చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నగేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి దాతల సహకారం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై.15**



మహబూబాబాద్, జిల్లా డోర్నకల్ మండలం వైద్య ఆరోగ్యశాఖలో దాతల సహకారం, తోడ్పాటు మరువలేనిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. తోడేళ్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎన్ కె ఆగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఒక రిఫ్రిజిరేటర్, 10 కుర్చీలు, మందులు పెట్టుకోవడానికి మూడు ర్యాకులు, ఒక స్ట్రెచ్చర్ విరాళంగా అందించినందుకు ఆ సంస్థ వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఎంతగానో సహకారిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సద్విజ, డాక్టర్ మేఘన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవన స్థలదాత తాళ్లూరి కృష్ణారావు, ఎన్ కె ఆగ్రోస్ ఎక్స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పి ఆర్ ఓ శివప్రసాద్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి మంజుల సూపర్వైజర్లు వెంకన్న యాంజిలా, రాకేష్,ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి (జిల్లా.15) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో నిరుపేద కుటుంబమైన గడ్డం మురళి (చిందు) గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ముష్క జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాన సత్యనారాయణ,ఉపాధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య,కోశాధికారి ఈసారపు కృష్ణ,యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు జేరిపోతుల చిన్న బాలయ్య తదితరులు వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్ ల పంపిణీ

**జనసముద్రం న్యూస్ జులై 14 హుజురాబాద్**



సోమవారం రోజున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 54 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్) మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను, విద్యార్థులకు టాలెంట్ టెస్టులను నిర్వహించి బహుమతులు అందించడం,పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ను ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ మేఘన,ఉపాధ్యాయురాలు మంజుల,సిఆర్పి అమరేందర్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్,మాజీ వర్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,మార్తా రవీందర్, బొంగోని రాజమౌళి,దానం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- **మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.15) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**



ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేసినారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం .

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 15.**
పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక వినుకొండ రోడ్ లోని రోటరీ కమ్యూనిటీ హాల్లో నరసరావుపేట రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. హరిహర ప్రసాద్ డిస్టిక్ గవర్నర్ నామిని రోటరీ ఇంటర్నేషనల్ డిస్టిక్ 3150, అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య లు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, ఫాస్ట్ గవర్నర్లు కె.పి. రంగారావు, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్, సెక్రటరీ భవనం పునీందర్ రెడ్డి, ట్రెజరర్ కట్టమూరి ఆంజనేయులు, రోటరీ క్లబ్ డైరెక్టర్లు ఎస్ . కె.జిలాని మాలిక్, పి.శివ నాగరాజు, సిహెచ్



నాగలక్ష్మి సునీత, జమ్ముల రాధాకృష్ణ, వేమా వెంకటేశ్వరరావు, పోటు అచ్యుత్, పాశం కృష్ణారావు, పులిపాటి రమేష్, లింగ ఆంజనేయులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు వీరాంజనేయులు, చేకూరి సాంబశివరావు, రాయల శ్రీనివాసరావు, మామిడి సుబ్బారావు, మురారిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి, ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ షేక్ మస్తాన్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రొటేరియన్లు తమ తమ వృత్తి వ్యాపారాలలో, అనేక రంగాలలో బిజీగా ఉన్నప్పటికీ సమాజ హితం కోసం పాటుపడాలనే లక్ష్యంతో సేవా ప్రాజెక్టులు రూప కల్పన చేయడం అభినందనీయమని, రోటరీ సభ్యుల సహకారంతో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలగడం,ప్రతి కమిటీ పదవి కాలంలో పోలియో అరికట్టడం కోసం అవగాహన సదస్సులు, దివ్యాంగులకు వీల్ చైర్స్, కృత్రిమ పరికరాలు, అక్షరాస్యతాను పెంచే విధంగా పాఠశాలలకు మౌలిక వసతులు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయుట, ఆయా సేవా కార్యక్రమాల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరిస్తూ, రాజకీయాలకు, కులమతాలకు, ప్రాంతాలకు, అతీతంగా రోటరీ సేవాలు విస్తృత పరిచే విధంగా కృషి చేస్తుందని కొనియాడారు.

# గుంటూరు ఎస్పీ ఆఫీస్ ఎదుట నిరసనకు దిగిన అంబటి రాంబాబు.

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి (గుంటూరు) జూలై 15.**




గుంటూరు లో ఎస్పీ ఆఫీస్ ఎదుట సోమవారం నాడు గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు మరియు మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కొందరు వైసీపీ నేతలు నిరసనకు దిగారు. సత్యమేవ జయతే అంటూ వేణుగోపాల్ రెడ్డి ప్లకార్డు పట్టుకోగా నా ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని ప్రార్థన అంటూ అంబటి రాంబాబు ప్లకార్డు పట్టుకొని నిరసన తెలిపారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులపై స్పందన లేకపోవడంతో నిరసనగ దిగారు వైసీపీ శ్రేణులు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన పల్నాడు జిల్లా కలెక్టర్. పి అరుణ్ బాబు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 15.**



సోమవారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారిగా వేదికలో వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్‌లో తప్పకుండా నమోదు కావాల్సిందిగా సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులకు తగిన ఎండార్స్‌మెంట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

# సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో మండల క్లస్టర్

- **ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్**
- **అడు అడుగున ఆత్మీయ స్వాగతాలు పలికిన లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలు**

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జులై 15**
మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా,యువజన %డ% క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి



సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు అనంతపురం గ్రామం ఈడిగపల్లి,హరిజనవాడలలో లో తెలుగు తమ్ముళ్లు కలిసికట్టుగా సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఇచ్చి ప్రభుత్వం చేపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ మరియు వృద్ధ్యాప, వికలాంగుల,వితంతువుల పించిన్ పెంచడం మరియు అభివృద్ధి కార్యక్రమాలను డోర్ టు డోర్ వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబవు అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుపుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు అభిప్రాయాలను మరియు సమస్యలను తెలుసుకొని వారు అందించిన విలువైన అభిప్రాయాలను మై టిడిపి నమూనాలో నమోదు చేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యనుమల మదన్ మోహన్ తో పాటు గురు స్వామి సోడి వెంకటేశ్వర్లు,సహదేవ, కావలి ఆంజనేయులు,రవిశంకర్ రాయల్, హేమంత్,అంగడి రమణ, శంకర్, రెడ్డి శేఖర్,మనోహర్, ఓబులేసు, గంపల ఆంజనేయులు, మోహన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లో బి సి మహిళా కు అవమానం

- **గౌడ కులస్తురాలు ఉప్పల హారిక పై దాడిని ఖండించిన ఏలూరు జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికిన శ్రీనివాస్.**



**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్ , జూలై 14,**
కూటమి పాలనలో దౌర్జన్య కాండ కొనసాగుతోంది అని ఏలూరు జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో అన్నారు కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా ప్రథమ పౌరురాలు బీసీ మహిళ గౌడ కులానికి చెందిన ఉప్పల హారిక పై టీడీపీ మూకలు చేసిన దాడిని ఖండిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు బీసీలను ప్రోత్సహిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం బీసీలపై దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటుందని అన్నారు తక్షణమే ఉప్పల హారిక పై దాడికి పూనుకున్న వారిని గుర్తించి శిక్షించాలని ఆయన అన్నారు.

# నైతిక విలువల పై అవగాహన సదస్సును

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, జులై:16**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు బిక్కవోలు రక్షణ శాఖ ఆధ్వర్యంలో నైతిక విలువల పై అవగాహన సదస్సును పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి సభాధ్యక్షులుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిక్కవోలు మండల ఎస్సై రవిచంద్ర కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి అనేక చెడు ప్రభావాల గురించి వాటిని అధిగమించి ఏ విధంగా భవిష్యత్తులో ముందుకు వెళ్లాలి, డ్రగ్స్ సిగరెట్ మందు జూదం వంటి కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొబైల్ వాడకం తగ్గించి అవసరానికి మాత్రమే వాటిని వినియోగించాలని సూచించారు,ఎవరైనా






పాఠశాలలోనూ పాఠశాల వెలుపల శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని విద్యార్థులు అలాంటి అన్ని కార్యక్రమాలకు దూరంగా ఉండి, మంచిని అలవర్చుకొని విద్యను క్రమశిక్షణతో అభ్యసించి ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే ఎస్ఓఎస్ యాప్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడానికి ఎలాంటి నైతిక విలువలతో కూడిన అవగాహన సదస్సులు ఉపయోగపడతాయని కార్యక్రమాన్ని నిర్వహించిన బిక్కవోలు పోలీస్ శాఖ వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరిరెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారంపూడి యువ రాజారెడ్డి, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు జక్క వీరభద్రం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బిక్కవోలు పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన తాసిల్దార్ బి. కిరణ్ కుమార్.

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి. జులై 15.**
సోమవారం నాడు ( ది.14.07.2025 ) నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేయించాలి అని కోరారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్యలు ఉన్న ప్రజలు పాల్గొని వారి సమస్యలను తాసిల్దార్ కి తెలియజేశారు. వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను అని తెలిపారు.



# దేవరంపాడు నేతి వెంకన్న స్వామి హుండీ ఆదాయం 4,87 110 రూపాయలు .

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 15.**



పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజక వర్గం రాజుపాలెం మండల పరిధిలోని దేవరంపాడు గ్రామ శివారులో ఉన్నటువంటి నేతి వెంకన్న స్వామి హుండీ ఆదాయం సోమవారం మధ్యాహ్నం లెక్కించినట్లు దేవదాయ శాఖ ఈవో గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం నాలుగు లక్షల 87 వేల నూట పది రూపాయలు ఆదాయం రావడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మీడియా పూర్వకంగా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# మోటకట్ల గ్రామం ఎస్ టీ కాలనీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**సంబేపల్లి జనసముద్రం న్యూస్ జూలై 15**
రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం ఎస్టీ కాలనీ గ్రామం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌బిరెడ్డి ఆదేశానుసారం లక్ష్మీప్రసాద్‌బిరెడ్డి మౌర్యబిరెడ్డి సూచనల మేరకు నిర్వహించడం జరిగినది ఇంటింటికీ కూటమి ప్రభుత్వం చేసిన వృద్ధాప్య పెన్షన్ పెంచడం గాని, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం గానీ, ప్రతి ఇంటిలో ఎలాంటి సమస్య ఉన్న మై టిడిపి నమూనాలో నమోదు చేయడం జరిగినది ,



చదివే పిల్లలు అందరికీ ఇచ్చిన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు , అన్నదాత సుఖీభవ, ఇళ్లు నిర్మాణం,గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మోటకట్ల గ్రామం ఎస్ టీ కాలనీలో త్రాగునీరు సమస్యను ట్యాంకర్ల ద్వారా తోలి తక్షణము పరిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వంగిమళ్ల శివప్రసాద్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ హరిప్రసాద్ యాదవ్, బూత్ కన్వీనర్ లు వంగిమళ్ల మల్లికార్జున్ రెడ్డి మరియు పూజల కాటంరాజు, ఐల మోహన్ రెడ్డి, సీఎం వెంకట్రమణ, తిమ్మారెడ్డి,పఠాన్ బాబ్జీ, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతంగా చేశారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన లక్కీరెడ్డి పల్లి జనసేన ఇంచార్జ్ నిమ్మన పల్లి పవన్ కుమార్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 15**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలోమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసినా లక్కీరెడ్డి పల్లి జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ దుశ్యాలువతో సత్కరించారు. అనంతరం లక్కీరెడ్డిపల్లి లో జరుగుతున్న పలు అంశాలపై మంత్రి తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ న్యూస్ చైర్మన్ పెద్దపల్లి శేఖర్, హార్స్ లైఫ్ వాటర్ ఎండి సుబ్బు, పాల్గొన్నారు.



# చింతలపూడి మండలం15-07-2025 వ తేదీన శంఖుచక్రపురం సబ్ స్టేషన్ పరిధిలో గల సత్యసాయి 24 గంటల ఫీడర్ మరియు రేచర్ల సబ్ స్టేషన్ పరిధిలో

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 15**
యర్రగుంటపల్లి 24 గంటల ఫీడర్లకు రెడస్ వర్క్స్ నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ఆయా ఫీడర్ల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
పీర్.అహ్మద్ ఖాన్
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
ఆపరేషన్
జంగారెడ్డిగూడెం
ఆపేపీడీసీల్

# పేద ప్రజల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

- గత పాలనలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థని దారిలో పెడుతున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.
- గాజులు ఖాదర్ బాషా కుప్పం పరిశీలకుడు

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 15**

రాయచోటి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సమస్యలే. పరిష్కారమే మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారి లక్ష్యం...,. గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుప్పం పరిశీలకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి



గాజుల ఖాదర్బాషా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు పరిపాలన దేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులకంటే కూడా మంచి పరిపాలన అని చంద్రబాబు పరిపాలనలో అందరూ సంతోషంగా ఉంటారని రాష్ట్ర ప్రజలందరూ ఢంకా మోగిస్తూ చెబుతూ జేజేలు పలుకుతున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు మంత్రి లోకేష్ విద్యను గత ప్రభుత్వంలో పూర్తిగా భ్రష్టు పట్టిస్తే నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో విప్లవం తీసుకొచ్చారని పిల్లలంతా చదువుకోవాలి భవిష్యత్తుకు మార్గదర్శకులు విద్యతోనే అన్న నినాదం నారా లోకేష్ బాబు దే అని చెప్పారు ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. నిరుద్యోగ సమస్యను నిర్మిలించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చంద్రబాబు గారు చేస్తున్న కృషి ఫలితంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో మన రాష్ట్రానికి వస్తున్నాయి అని తెలిపారు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మహిళలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికృషితో రోడ్డు వేశారని తెలిపారు సమస్యలను తీసుకుని వెళితే సమస్యలను కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మల్లికార్జున బలరాం రాము తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా మణికంఠ హైదర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధి నా అజెండా.

- బాబా శతజయంతోత్సవాలకు పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభ తీసుకొస్తా
- 1కోటి 65 లక్షలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- ఇంటింటికి వెళ్లి ఎంతో ఓపికతో సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.
- అర్హులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- చంద్రన్నది ప్రజా ప్రభుత్వం....

**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూలై 15:–**

నియోజకవర్గంలోని పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారి పల్లి లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. మున్సిపాలిటీలోని ఐదో వార్డులో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఎన్నో ఏళ్లుగా త్రాగునీటి సమస్య ఉన్న 5వ వార్డులో త్రాగునీటి పరిష్కారానికి తక్షణం రూ.3 లక్షల పైగా నిధులతో నూతన బోరును మాజీ మంత్రి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబులేసు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి రూప రేఖలు మారుస్తామన్నారు.శ్రీభగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీకి నూతన శోభను తీసుకొస్తామని తెలిపారు.పుట్టపర్తి బెస్ట్ గేట్ రహదారి నిర్మాణం పనుల కోసం 88 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు అదే విధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు రూ.75 లక్షలతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.పుట్టపర్తి లో





ప్రధాన రహదారులతో పాటు ఆయా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.బాబా శతజయంతోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నిధులు మంజూరు చేయాలని జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ని ప్రత్యేకంగా కోరామని బాబా జయంతి ఏర్పాట్లకు మంత్రులతో జిల్లా అధికారులతో ఓ కమిటీని వేసి అభివృద్ధి పనులు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇందులో పుట్టపర్తి నగరం తో పాటు చుట్టూ ప్రక్కల ప్రాంతాల రోడ్లు మరమ్మత్తులు,పుట్టపర్తి సుందరీకరణ పనులు , త్రాగునీరు,విద్యుత్,పారిశుధ్యం వంటి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు తోడుగా పూడా పార్కులు అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ ఫండ్ కింద జాయ్ లుక్కాస్ కంపెనీ ద్వారా కోటి 20 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పుట్టపర్తి లో ఉన్న బాబా భక్తులు మరియు పుట్టపర్తి అభివృద్ధిని ఆకాంక్షించే సత్య సాయి భక్తులు పుట్టపర్తి అభివృద్ధికి తమ వంతుగా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తిని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పాలన సాగుతోందని పేర్కొన్నారు.ఏ నియోజకవర్గంలో చేపట్టిన విధంగా యు ఎమ్మెల్యే డైనమిక్ గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి నేతృత్వంలో పుట్టపర్తిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.పుట్టపర్తి మున్సిపాలిటీలో ఈరోజు 1కోటి 65 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభమైనట్టు తెలిపారు.అంతేకాకుండా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి బాబా శతజయంతోత్సవాలకు సుమారు 105 కోట్లు సి ఎస్ ఆర్ ఫండ్ కింద జోయాలుక్కాస్ కంపెనీ ప్రతినిధులు కోటి 20 లక్షలు,మున్సిపాలిటీ అభివృద్ధికి రిజిస్ట్రేషన్ ల రూపకంగా బుక్కపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఖజానా కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న రూ.4కోట్లలో సగం రూ.2 కోట్లు మంజూరు చేస్తే పుట్టపర్తిలో కొంత అభివృద్ధి పనులు చేపట్టి అవకాశాలున్నాయన్నారు. పుట్టపర్తి అభివృద్ధికి ప్రజల సహకారంతోపాటు బాబా భక్తులు తమ వంతుగా భాగస్వాములు కావాలని కోరారు.అదేవిధంగా పుట్టపర్తి పడమర గేటు రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ కు సంబంధించిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు.పడమర గేటు ప్రాంతంలో విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు అయిందని సత్యసాయి ట్రస్ట్ స్థలం కేటాయిస్తే ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారిపల్లిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో పూర్తిచేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాలు ద్వారా తెలియజేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కూటమిపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటు చిరునవ్వు కనబడుతోందన్నారు.ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ ఓబులేసు మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్,ఇంజనీర్ నరసింహమూర్తి, పుట్టపర్తి టిడిపి పట్టణ సీనియర్ నాయకులు కన్వీనర్ బోయ రామాంజినేయులు,టీడీపీ యువ నాయకులు రామారావు, లక్ష్మీపతి, గంగాధర నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి,టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, ఓబులేసు , బెస్త చలపతి,పిసి గంగన్న , జయప్రకాష్, పుల్లప్ప,సురేష్ చౌదరి,మురళి ,కృష్ణ ప్రసాద్, రాంమోహన్ చౌదరి,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మ శ్రీ పుట్టిన రోజు వేడుకలు లో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో నందిగం సీతారామ తిలక్ (బాబీ)

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూలై 15**



ఏలూరు జిల్లా జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మ శ్రీ పుట్టిన రోజు వేడుకలు లో పాల్గొన్న ఏలూరు పార్లిమెంట్ పుట్టా మహేష్ కుమార్ తో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్ (బాబీ) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

# సిఎం చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసిన తల్లికి వందనం లబ్దిదారులు

**జనసముద్రంన్యూస్, జూలై 15, వెల్దుర్తి మండలం,**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పాపిరెడ్డికుంట తండా కు చెందిన కాండ్లవత్ సాములు నాయక్, నాగేశ్వర బాయి దంపతులకు ఆరుగురు ఆడపిల్లలు. కూటమి ప్రభుత్వం అమలుపరిచిన తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 13 వేల రూపాయల చొప్పున మొత్తం ఆరుగురు పిల్లలకి కలిపి మొత్తం 78,000 రూ.లు తల్లి ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ ఆరుగురు పిల్లలకి తండ్రి అయిన సాములు నాయక్ వైసీపీ పార్టీకి సానుభూతిపరుడు. ఈయన గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పాపిరెడ్డికుంట తండా గ్రామంలో వాలంటీర్ గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కనీసం టీడీపీకి ఓటు కూడా వేయలేదని..., అయినా సరే బడులు తెరిచే సమయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి పక్షపాతం లేకుండా పార్టీలకు అతీతంగా ఆరుగురు బిడ్డలకు తల్లికి వందనం పథకం ద్వారా నగదు బ్యాంకులో జమ చేశారని కుటుంబమంతా ఆనందం వ్యక్తం చేస్తూ.. కృతజ్ఞతలు తెలియజేశారు.

## గౌతమ్ స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సందేశం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.15.**



గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్ ఆదేశాలు ప్రకారం గుడివాడ గౌతమ్ స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన, మత్తు పదార్థాలు మరియు కాల్ మనీ మొదలగు అంశాల గురించి గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి.నాగరాజు విద్యార్థులకు అవగాహన సదస్సులో వివరించినారు. ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు గౌతమ్ స్కూలు విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు రెగ్యులేషన్స్ గురించి వివరిస్తూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేచినారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించి విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు సేవించిన ఎడల అనారోగ్యంతో బాధపడటమే కాకుండా మత్తు పదార్థాలు సేవించిన వారిపై పోలీస్ కేసులు బుక్ చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తారని, కావున విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తెలియపరస్తూ మరియు మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిసిన యెడల పోలీస్ వారికి తెలియపరచవలసినదిగా కోరినారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్ ఈజీ మనీ కి అలవాటు పడి యాప్ లు గాని, లింకులు గాని క్లిక్ చేయరాదని, సైబర్ సెక్యూరిటీ పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్యలు ఎదురైనపుడు 1930 కాల్ గురించి, డయల్ 112 కాల్ ఉపయోగం, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు గౌతమ్ స్కూలు ప్రిన్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని అడ్డగించిన మాచర్ల పోలీసులు.

- ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది. గౌతమ్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 15.**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల మండల పరిధిలోగల కొత్తపల్లి గ్రామంలో బాబు షూరిటీ –మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని పోలీసులు అడ్డగించారు. కార్యక్రమం నిర్వహిస్తే కేసులు పెడతామంటూ వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను పోలీసులు అడ్డగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన వైఎస్ఆర్సిపి నరసరావుపేట పార్లమెంట్ ఇంచార్జ్ గౌతమ్ రెడ్డిని పోలీసులు అడ్డగించి తిరిగి వెనక్కి పంపించటం జరిగింది. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా పోలీసు వ్యవస్థ నడుస్తుందని ఈ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు అనే విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గర నుంచి రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రశ్నించే వారే ఉండకూడదని అక్రమ కేసులు పెడుతున్నావా ? అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా పిన్నెల్లి సోదరులపై రోజురోజుకు అక్రమ కేసులు పెడుతున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు.

# తప్పిపోయిన బాలుడును తొందరగా వెతికి తల్లిదండ్రులకి అప్పగించాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి జులై.15**



నిమ్మకూరు గ్రామ సర్పంచ్ పడమట దుర్గ శ్రీనివాసరావు 8 సంవత్సరాల కుమారుడు తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో తప్పిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జిల్లా అధికారులతో మాట్లాడి త్వరగా బాబుని వెతికి తల్లిదండ్రులకు అప్పచెప్పాలని కోరిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితో పాటు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం తెలుగుదేశంపార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.లి

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,జూలై15 .2025

# చిరు వ్యాపారి బోశెట్టి శ్రీనివాస్ దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేసిన సమ్మి గౌడ్

## శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 15

మహబూబాబాద్ జిల్లా,కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామం హనుమంతరావు కాలనీ కి చెందిన బోశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.
వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని శ్రీనివాస్ పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు.
బాధితుడి కుటుంబ సభ్యులు మృతుని భార్య నర్సమ్మ, కుమారులు అశోక్,హరి లను ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని దహన సంస్కారాలకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలుఏకష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తనవంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు.
నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కాలనీ వాసులుసమ్మిగౌడ్ నుఈసందర్భంగాఅభినందించారు
సమ్మిగౌడ్ తో పాటు ఎర్రం శెట్టి అశోక్,ఎండి పాషా,నరేష్,సాంబ,ఇమ్రాన్,సురేష్,పవన్,వెంకట్,మ



హేష్,గణేష్,రంజిత్, శ్రీకాంత్,రమేష్,శేఖర్, దేవా, హరిసింగ్,సన్నీ,శ్రీకాంత్,నాగరాజు,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను రాకుండా అరికట్టాలి : జాడి ఈశ్వర్ నేతకాని.

నూగూరు వెంకటాపురం,జనసముద్రం న్యూస్,జూలై15.

వెంకటాపురం మండలంలో పలు గ్రామాలలో పారిశుధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందని, పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ వ్యవస్థాపకులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని, ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. వర్షాకాలసీజన్ ప్రారంభం అయినందున టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదాలుఉన్నాయని, వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని ప్రతి గ్రామాన్ని సందర్శించాలని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, అన్ని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని,



గ్రామాలలో రోడ్ల పక్కన ఉన్న చెత్త చెదారాన్ని శుభ్రం చేయాలని, మురికి కాలువలు శుభ్రం చేపించాలని, రోడ్ల పక్కన గడ్డి, చెట్ల పోదలు లేకుండా చేయాలని కోరారు. నీటి నిల్వలు ఉన్న చోట ప్రభుత్వమే మట్టితో నీటి గుంతలను పుడ్చాలని ఆయనఒకప్రకటనలో కోరారు.
ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం , సీజన్ వ్యాధులకు తగ్గట్టుగా ఆసుపత్రిలో మెడిసిన్ ఉండేలా ముందే ప్లాన్ చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేక పేద ప్రజలుతమప్రాణాలనుకాపాడుకోవడానికి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆస్తులు అమ్ముకుంటున్నారని, అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో సీజన్ వ్యాధులకు తగ్గట్టుగా వైద్య సదుపాయాలు ముందే కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# తుర్కకాశ కుల సంక్షేమసంఘం జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గులాం అహ్మద్ హుస్సేన్ ఎంఐఎం ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జ్ వినతి పత్రం సమర్పణ.

( జనసముద్రం న్యూస్ మల్లాపూర్ మండల్ , జూలై 15 )

మెట్ పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఏఐఎంఐఎం జగిత్యాల జిల్లా అధ్యక్షులు యూనస్ నదీమ్ కోరుట్ల అధ్యక్షులు రఫీక్ మెట్పల్లి అధ్యక్షులు మహమ్మద్ అఖిల్ కు తుర్క కాశకుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఉపాధ్యక్షులు సయ్యద్ హుసేన్ ప్రధాన కార్యదర్శిసయ్యద్ అలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ జహంగీర్ ముఖ్య సలహాదారు సయ్యద్ అలీమ్ తురక కాశీనగర్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ సదుల్లా నాయకులు షేక్ హుస్సేన్ సయ్యద్ గోరేమియా



వినతి పత్రం అందించారు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ మాట్లాడుతూ కాశకులానికి గత 75 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వము గుర్తించలేదు భారతదేశంలో అతి బీద కులం తురక కాశ కులం కులాన్ని గుర్తించి బండ కొట్టే తురక కాశులు ఎక్కడ బండ రాళ్లు ఉంటే అక్కడగుట్టల్లో బండలు కొడుతూ జీవనం గడుపుతున్నారు మా తురక కాశ కులాన్ని గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి మమ్ములను ఆదుకోవాలని వినతి పత్రం అందించగా తప్పకుండా మీ కులానికి మద్దతు ఇచ్చి అధికారంలో ఉన్న ప్రభుత్వంపైఒత్తిడిచేసిఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఓవైసీ తో మాట్లాడి పార్లమెంటులో తుర్క కాశకులం గురించి ప్రస్తావించే విధంగా మాట్లాడతానని అదేవిధంగా శాసనసభలో కూడా చర్చించేలా ప్రభుత్వంపైఒత్తిడిచేసితూర్కాశ కులానికి తప్పకుండా ఎంఐఎంపార్టీఅండగాఉంటుంది అని హామీ ఇవ్వడం జరిగింది.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం - యుయస్పిసి.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 15,

ఈ నెల 23,24 తేదీలలో మెమోరాండాలు.
ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు.
ఆగస్టు23నహైదరాబాద్లో రాష్ట్రస్థాయి మహాధర్నా.
బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి. పైరవీ డిప్యుటేషన్లు రద్దు చేయాలి.
ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓ ను సవరించాలి.
పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

**-యుయస్పిసి డిమాండ్.**




ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్ స్టీరింగ్ కమిటీ సమావేశం టియస్‌యుటిఎఫ్ కార్యాలయంలోఎం.సోమయ్య అధ్యక్షతన జరిగింది. యుయస్‌పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, ఎ. వెంకట్, చకినాల అనిల్‌కుమార్, నన్నెబోయిన తిరుపతి, టి. లింగారెడ్డి, యస్. హరికిషన్, బి. కొండయ్య,యం.సైదులు,డి.రాజయ్యలుపాల్గొన్నారు. యుయస్‌పిసి స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికలహామీలనుఅమలుపరచడంలేదు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని యుయస్‌పిసి డిమాండ్ చేసింది. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓపోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులనువెంటనేభర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయులసర్దుబాటుమార్గదర్శకాలనుసవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలువేసినాసమస్యల పరిష్కారం కాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుయస్‌పిసి తీర్మానించింది.

**ఉద్యమ కార్యాచరణ:**

1. జులై 23, 24 తేదీలలో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు,
2. ఆగస్టు ఒకటిన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు,
3. ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనాచొరవచూపిసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అబ్దుల్ ఖయ్యూం కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు మరువలేనివి ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్‌నియోజకవర్గం,జనసముద్రంన్యూస్,జూలై 15

ఉట్నూర్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం నిత్యం పాటు పడిన కట్టర్ కాంగ్రెస్ వాది దివంగత కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూం అని,వారి మృతి పార్టీకి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్ ఖయ్యూం సంస్మరణ సభ నిర్వహించారు.ముందుగా వారి మృతిని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. 30ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్మి పార్టీ బలోపేతం కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన నేత అబ్దుల్ ఖయ్యూం అని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం



తన సర్వస్వాన్ని పార్టీకి అంకితం చేశారని, వారు లేని లోటు తీర్చలేనిదన్నారు. కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని సమాజ హితం కోసం పాటు పడిన వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ



ఇచ్చారు. ఏ సహాయ సహకారాలు కావాలన్నా తన ఇంటితలుపులు ఎల్లప్పుడూ తెరచి ఉంటాయన్నారు. ఎమ్మెల్యే తనవంతుగా 1లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అబ్దుల్ ఖయ్యూం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల లో మాదాపూర్ కాలనీ నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే.

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే.కోరుట్ల పట్టణంలో ని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక పాఠశాల లో ప్రవేశాలకై విద్యాశాఖ సిబ్బంది మరియు స్థానిక కౌన్సిలర్,మునిసిపల్ రిసోర్స్ పర్సన్,అంగన్ వాడి టీచర్,పరేన్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీ నందు సర్వే నిర్వహించారు. సర్వే లో 30 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది.
కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ, ఆర్ పి ఇర్ఫాన బేగం,అంగన్ వాడి టీచర్ అనసూయ, పేరెంట్స్ కమిటీ సభ్యులు షేక్ అజర్,రిహన బేగం, సి.ఆర్.పిలుటి.సత్యనారాయణరావు,దేవేందర్,పి.గంగాధర్,మాన్విత,జ్యోతి లు పాల్గొన్నారు.





# జర్నలిస్టులకు ప్రభుత్వ అండ అవసరం.

## సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ ) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం.

వర్షం. ఎండ. రాత్రి. పగలు అన్న తేడా లేకుండా ప్రజల సమస్యలను ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టులు వీరే నిజమైన యోధులు అని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముజాహిద్ తెలిపారు. తినడానికి లేకపోయినా బాధ్యతతో వార్తలు కవర్ చేస్తుంటారని పేర్కొన్నారు.
ప్రభుత్వం మీడియా వెలుగు మాత్రమే చూస్తోంది కానీ జర్నలిస్టుల కష్టాలపై కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ఫ్రీలాన్స్ చిన్న మీడియా జర్నలిస్టులకు నెలకు ?5,000 ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వారికి కనీస భద్రత కల్పించాలని ముజాహిద్ కోరారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల ఎస్ ఐ చిరంజీవిని ఘనంగా సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్.







( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

కోరుట్ల నూతన ఎస్ ఐ చిరంజీవి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అనంతరం ఘనంగా సన్మానించారు.
సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ప్రజాసంఘాల జేఏసీ నాయకులతో ఎస్ఐ ని కలిసి ఘనంగా సన్మానించిన పేట భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలో, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను ప్రజలను సమన్వయం చేయాలని ఈమధ్య కోరుట్లలో క్రైం పెరగడంవల్లప్రజల్లోభయాందోళనలు పెరుగుతున్నాయని వాటినిఅదిగమించాలనిఆశిస్తున్నట్లుపేటభాస్కర్‌తెలిపారు.
కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్,రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లాసలహాదారువెంకటేశ్వరరావు,నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, డివిజన్ నాయకులు పాతర్ల నర్సయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.15),జనసముద్రం న్యూస్



చర్లపల్లి డివిజన్ వివిధ కాలనీలకు ఎన్ఓసి రావడం తో ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్‌ని వారి కార్యాలయంలో సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మిరెడ్డి.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీలకి చెందిన రెడ్డి కాలనీ,భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎంఆర్ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలంనుండినీరుబయటికిపోలేకచాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,వెలుమ రెడ్డి,అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ప్రసాద్ రావు ని శాలువాతో సన్మానించిన ఎర్రోళ్ల చైతన్య

జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్15:

ఎల్కతుర్తి మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ప్రసాద్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు.మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ప్రసాద్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, ఎర్రోళ్ల చైతన్య.యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ, సుమన్ గౌడ్.

# ఆశ ఆసుపత్రి నీ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 15:



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ ఆసుపత్రి ని కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసించే ఎల్లమ్మబండ ప్రాంతంలో అన్ని రకాల వసతులతో ,అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో ఆసుపత్రి ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని , సరసమైన ధరలతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, జిల్లా గణేష్, పోశెట్టిగౌడ్, మహేష్, గోపాల్, లింగం, ఆదర్శ్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు




# ప్రజా వాణి కార్యక్రమం,

జనసముద్రం న్యూస్ భీమారం జులై 15:

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు భీమారం తహసిల్దార్ సదానందం అన్నారు, సోమవారం రోజున భీమారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు దరఖాస్తులు వచ్చినట్టు వాటిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయనున్నట్టు భీమారం తహసిల్దార్ సదానందం తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా ,(జులై.15)జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చెట్లు లేదా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతనుకాపాడుకోవడం,జీవవైవిధ్యాన్నిపరిరక్షించడంమరియుఅనేకఆర్థికమరియుసామాజికప్రయోజనాలను అందించడం వంటి చెట్ల ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఆ తర్వాత ఉపాధ్యాయులు,విద్యార్థులు పర్యావరణ సంరక్షణ గురించి ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘు,అఖిల మాట్లాడుతూ చెట్ల మొక్కలను నాటండి వాటిని కాపాడే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు.అటవీకరణను ప్రోత్సహించడంతో పాటు,సామాజిక బాధ్యత భావాన్ని సృష్టించడం మరియు పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.పర్యావరణంపై సానుకూల ప్రభావం చూపే ఈ వేడుక మా పాఠశాలలో జరుపుకున్నందుకు ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ అఖిల హర్షం వ్యక్తం చేసారు.

## చంద్రశేఖర్ వర్ధంతి సభను జయప్రదం చేయండి : ఆర్. మధుసూదన్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ మణుగూరు జూలై 15.**

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.), అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు,టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కోరారు. చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను మణుగూరు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ ఈ నెల 16 న ఇల్లందులో స్మారక స్థూపావిష్కరణ, ప్రదర్శన, వర్ధంతి సభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పాటు తర్వాత దేశవ్యాప్త ప్రచార ఉద్యమం లో పాల్గొన్నాడని, ఢిల్లీని చుట్టుముట్టిన రైతాంగ ఉద్యమం లో నెలల తరబడి పాల్గొని చురుకైన పాత్ర పోషించారన్నారు.

వర్ధంతి సభ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి. జానయ్య, పి. సంజీవరెడ్డి, రాజ్ కుమార్, వంశీ, బాలకృష్ణ, బత్తుల. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సందడి.





**జనసముద్రం న్యూస్ ,జూలై 15.**

బోనకల్ మండలం బోనకల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమంలో బోనకల్ లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు .మంద రామ లక్ష్మి ,అశోక్ దంపతులు మరియు మంద లక్ష్మి ,నాగేశ్వరరావు దంపతుల గృహాలను ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ గారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు గారు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మరిది శీను, కాంగ్రెస్ నాయకులు సంజీవరావు , గూడా నర్సయ్య శాస్త్రి మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

## మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు, భీమారంకు చెందిన కోట మహేందర్ కు గాయాలు,

**జనసముద్రం న్యూస్ భీమారం జులై 15:**

ఆదివారం రోజు రాత్రి సమయంలో మోటార్ సైకిల్ ను కారు ఢీకొనడంతో ఒకరికి గాయాలు అయినట్టు భీమారం ఎస్సై కే. శ్వేత, ఎస్సై కే. శ్వేత మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన కోట మహేందర్, వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నట్టు ఆదివారం రోజున సీసీ కార్నర్ లో ఫంక్షన్ లో ఫోటోలు తీసి భీమారం గ్రామానికి తిరిగి వస్తుండగా ఆదివారం రాత్రి సమయంలో భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాంతమ్మ గుడి వద్ద గుర్తుతెలియని కారు ఢీకొని వెళ్లిపోవడంతో కోట మహేందర్ కు కుడి చేతికి, కాళ్లకు ఇతర చోట్ల గాయాలయ్యాయని, బాధితుని బంధువు దుర్గం రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

## పట్టణ మహిళలు పల్లెటూరి వేషధారణ



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 15)**

ప్రతి ఒక్కరు రైతులను గౌరవించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో 'విలేజ్ థీమ్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు పట్నం మహిళలు పల్లెటూరి వేషాధారణ వేసి రైతులుగా మారారు.చిరుధాన్యాలతో వంటకాలు చేసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కష్టపడి దేశానికి అన్నం పెడుతున్నారని తెలిపారు. రైతులతో పాటు దేశ రక్షకులను ప్రతి ఒక్కరు గౌరవించాలని చెప్పారు. రైతుల దేశానికి వెన్నుముక అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలను తమ ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర మంత్రులకు రాష్ట్ర అధ్యక్షులకు ఎమ్మెల్యే ఎంపీ ఘనంగా స్వాగతం పలికిన సేవాదళ్ నాయకులు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి (జూలై 15)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తుంగతుర్తి అసెంబ్లీ తిరుమలగిరి లో సీఎం సభ సందర్భంగా పీసీసీ ప్రెసిడెంట్ B మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నాయకత్వంలో కాంగ్రెస్సే సేవాదళ్ ఆధ్వర్యంలో స్వాగతం సుస్వాగతం రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ముదిరాజ్ సామల రవీందర్ డాకర్ ప్రకాష్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సేవాదళ్ మాణిక్యరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగిరి తీరుతుంది.

- మెజారిటీ సర్పంచ్, ఎంపీపీ స్థానాలు,జెడ్పీ కూడా మాదే
- తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యం.మళ్లీ కెసిఆరే కావాలంటున్న ప్రజలు




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 15)**

తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి వారు మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అని కార్యకర్తలందరూ ఐక్యమత్యంగా ఉండి ఎన్నికలకు సిద్ధం కావాలని పంజుగుల శ్రీశైల్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం తాండూర్ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గారి నివాసం నందు గల పార్టీ కార్యాలయంలో తాండూర్ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లిన,ఏ వాడకు వెళ్ళినా మళ్లీ కెసిఆరే ముఖ్యమంత్రి కావాలంటున్నారని అన్నారు. తమకు సమయానికి రైతుబంధు వేయాలని వేడుకుంటున్నారు.కనీసం 30% మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేస్తే 15000 తీసుకుంటున్నారని అన్నారు.

అన్నిట్లోకమిషన్ దందా నడుస్తున్నదని మండిపడ్డారు .ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ గ్రామంలో కూడా అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు.

అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపరిచేందుకు కృషి చేయాలి అన్నారు.

కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలవాలనిఅలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.నాయకులంతాసమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జండా ఎగరవేయడంఖాయమనిదీమావ్యక్తం చేశారు.

మండల ప్రెసిడెంట్ వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ మొదటి నుంచి తాండూరు మండలం బీఆర్ఎస్‌కు కంచు కోటగా ఉందన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా మండలం లీడ్ ఇచ్చిందన్నారు.

కాంగ్రెస్ మోసాలకు,అన్యాయాలకు విసిగిపోయిన జనం ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాండూరు మండల మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచులు,ఎంపీటీసీలుమరియుబీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీఅధ్యక్షులుతాండూర్‌నియోజకవర్గ మహిళాకన్వీనర్‌మరియుయువజనవిభాగంనాయకులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసేందుకు సిద్ధమవడం బీసీల పట్ల కాంగ్రెస్ కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం:-మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్






**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.15)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేస్తుండడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికిపాలభిషేకంచేసినమేడ్చల్‌నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుదీర్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,మాజీ సర్పంచ్‌అబ్బసానియాదగిరియాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసేందుకు సిద్ధమవడం బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి,ఆర్డినెన్స్‌నుతేవడంద్వారాఈరిజర్వేషన్లనువర్తింపజేస్తారు.కామారెడ్డిబీసీడిక్లరేషన్‌కు కట్టుబడి,తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగాఈనిర్ణయంతీసుకున్నామనిమంత్రివర్గం ప్రకటించిందని తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మమతా గౌడ్,రూప్ సింగ్,రమేష్,మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,కీసర గుట్ట ఆలయధర్మకర్త సామల అమర్,సగ్గు అనిత,సీనియర్ నాయకులు విశ్వనాథం,రాజేందర్,కావడి మాధవ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ ఆలయ డైరెక్టర్ మెరుగు నరేష్,మాజీ వార్డు సభ్యులు దేవేందర్ ముదిరాజ్,శంకర్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,మొయినార్టీఅధ్యక్షుడుఫరూక్,కాయుమ్, ఎస్సీసెల్‌ప్రధానకార్యదర్శిసునీల్,మేడ్చల్‌నియోజకవర్గం మైనార్టీ ఉపాధ్యక్షుడు అశ్రాఫ్,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రఫిక్,మహిళ అధ్యక్షులు పైల లత,అవుషాపూర్ అధ్యక్షులు సల్మాన్,నాయకులు కొంతం బాల్ రెడ్డి,,ఘనపూర్ రాజు,అంకుశాపూర్ గంగి శంకర్, సత్తిరెడ్డి,జంగయ్య,మోహన్‌రెడ్డి,సందీప్,సురేష్,నర్సింగ్,బాలకృష్ణ,సాయి,కడుపోలరాజు,ప్రశాంత్,విజయ్, రామ స్వామి,శ్రీనివాస్,వెంకటేష్,సల్మాన్ రాజు, మధు,రవి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

సోమవారం రోజు గుండాల మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కారం అయ్యే సమస్యలను త్వరగా పరిష్కరించి పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులను పరిశీలిస్తూ లావణ్య పట్టాను పాత రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాక క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూసదస్సులో వచ్చిన ప్రతిదాస్తును భూభారతిలో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు దారి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా పరిష్కరించి ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు. అనంతరం గుండాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలు ఎంత వరకు పూర్తయ్యాయని కలెక్టర్ ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మా గ్రామంలో ఇసుక కావాలి అని ఒక వచ్చి అడగగా వాళ్ల గ్రామానికి కలెక్టర్ మోటకొండూర్ మండలం దగ్గరగా ఉంటుంది అని తెలుసుకొని మోటకొండూర్ మండల తహసీల్దార్‌తోమాట్లాడిసమస్యనుపరిష్కరిస్తామన్నారు. సిమెంట్ అధిక ధరకు అమ్ముతున్నారని తెలుసుకొని సంబంధిత డీలర్ ని పిలిచి సిమెంటు ఫ్యాక్టరీ సేల్స్ మేనేజర్ తో మాట్లాడి తక్కువ ధరకు ఇవ్వాలని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేస్తే ఎంతో మేలుజరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు అమలు అందరి బాధ్యత
## - ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్




**జనసముద్రం న్యూస్ జూలై 15:**

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఆగదని, ఆర్డినెన్స్ తెచ్చుటకు విపక్షాలు సహకరించాలని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ లోని జర్నలిజం విభాగంలో ఫూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది. దీనికి పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ఏడూ దశాబ్దాలుగా బడుగుల వెలుగులకు అడ్డంకి ఉన్న రిజర్వేషన్ల అమలు కోసం నాటి ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి కూడా కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు అనేక చర్యలు తీసుకున్నదని అందులో భాగంగా కులగణన చేసి, శాసనసభ లో తీర్మానం చేసి పంపిస్తే చట్టబద్ధత చేయకుండా బీజేపీ ప్రభుత్వం నానబెట్టి కాంగ్రెస్ పై నెపం నెట్టే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు నష్టం జరుగద్దని, మంత్రిమండలి ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ తెచ్చేందుకు తీర్మానం చేయడం శుభపరిణామమని కొనియాడారు.

1993లో విద్య,ఉద్యోగాలలో 69శాతం రిజర్వేషన్లు అమలుచేసినప్పుడుతమిళనాడు ప్రభుత్వం మద్దతుగా నాడు రక్షణగా కేంద్ర ప్రభుత్వం మద్దతుతో తొమ్మిదవషెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ ల్లో చేర్చి చట్టబద్ధత కల్పించి విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లుఅమలుచేయాలనీ,అప్పుడేమీవిశ్వసనీయతకు డోకా ఉండదని, ఆలా కాకుండా దొంగ దారుల్లో అడ్డంకులు సృష్టిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్న ప్రభాకర్ ,తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో పాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి. పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య,ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు.

## బోనాల ఏర్పాట్లపై గ్రామస్తులతో చర్చించిన చందు నాయక్.

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

షాద్ నగర్ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ సర్పంచ్ సుమిత చందు నాయక్ తెలిపారు.

సోమవారంఫరూక్నగర్మండలపరిధిలోనిఉప్పరిగడ్డ గ్రామపంచాయతీలో మాజీ ఎంపిటిసి రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సుమితా చందు నాయక్ ల ఆధ్వర్యంలోగ్రామస్తులతోపంచాయతీకార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల ఉత్సవాలు అని తెలిపారు. గ్రామదేవతలకు బోనం రూపంలో నైవేద్యం



సమర్పిస్తే ఆ గ్రామం కలకాలం చల్లంగా ఉండే అవకాశం ఉంటుందని గ్రామస్తుల ప్రగాఢ నమ్మకం. దాంతోనే ప్రతి ఏడాది ఆషాడమాసంలో చివరివారం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

గ్రామంలోని పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు బోనాలతో పాటు మొక్కులను చెల్లించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లువివరించారు.

బోనాలఉత్సవాలసందర్భంగా గ్రామంలో ఉన్న ఆలయాలనువిద్యుత్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

జూలై 20, 21వ తేదీలలో గ్రామంలో బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, ఎందుకు గ్రామస్తులందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భోగ్యనాయక్, తిరుపతయ్య, ఈర్ల రాములు, రాజు, రంగంపల్లి చంద్రయ్య, వెంకటేష్, ఈర్ల శీను లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐఐటీలో 120 ర్యాంకు సాధించిన విద్యార్థినీ ఘనంగా సన్మానించిన కుల సంఘ నాయకులు

ఖానాపూర్నియోజకవర్గం,జనసముద్రంన్యూస్,జూలై15

తండ్రి లేని లోటు , చిన్నప్పుడే సమస్యలు చుట్టుముట్టిన, వాటిని అన్నింటిని అధిగమించి, ఏకాగ్రతతో, పట్టుదలతో చదివి ఐఐటీలో ఒక 120 ర్యాంకు సాధించి ,ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించి ,వారణాసి లోని ఐఐటి కళాశాలలో సీటు సంపాదించుకున్న ఆ విద్యార్థి బానోత్శశికాంత్కువాళ్లకుటుంబసభ్యుల సమక్షంలో ఆదివారంలంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా నాయకులు నేతవత్ రాందాస్ నాయక్ బానోత్ రామారావు నాయక్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ మంగిబాయి కిషన్ గ్రామ పెద్దలు చవాన్ రామేశ్వర్. సంతోష్. రాథోడ్ నాందేవ్. రాథోడ్ శ్రీనివాస్. రాథోడ్ రామ్ దస్ నాయక్ చవాన్ దేవ్. బానోత్ ఉత్తమ్.లు సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాపూర్ లోని పీక్లా తాండ గ్రామానికి చెందిన బానోత్ శశికాంత్ సన్నాఫ్ షీలా, వసంతరావు, ఐ ఐ టి లో



120 ర్యాంకు సాధించి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మొదటి ర్యాంకు తీసుకో రావడం జరిగింది. ఇతని చిన్నతనంలోనే, ఇతనికి ఐదు సంవత్సరాల వయసు ఉన్నప్పుడే తండ్రి బానోత్ వసంత్ జైనూర్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ, 2007వ సంవత్సరంలో కంచన్పల్లి గ్రామం వద్ద ఆటో బోల్తా పడి ఆక్సిడెంట్ లో మృతి చెందారు. తల్లి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడిగా పనిచేస్తూ, తనకు ఇద్దరు సంతానమైన, ఒక అబ్బాయిని, ఒక అమ్మాయిని ఎంతో కష్టపడి చదివించడం జరిగింది .ఒకే ఒక కుమారుడైన బానోత్ శశికాంత్ తల్లి ఆశలను వమ్ము చేయకుండా, ఎన్ని అవరోధాలు , కష్టాలు వచ్చినా , ఎంతో కష్టపడి, పట్టుదలతో చదివి, ఐఐటీలో 120 ర్యాంకు తీసుకో రావడం జరిగింది .చదువులో మంచి ర్యాంకు వచ్చిన ఇతనిని ఇటీవల ఉట్నూర్ ఐటిడిఏ పిఓ కుష్బూ గుప్తా లాప్టాప్ ను అందజేసి ప్రోత్సహించడం జరిగింది. చదువులో రాణించి, అందరికీ మార్గదర్శకంగా నిలిచిన, శశికాంత్ బాగా చదివి, ప్రయోజకుడై, ఈ ప్రాంతానికి, పిక్లా తండా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు .

వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆసిఫాబాద్ కొమురం భీము జిల్లాలోని యువకులు, చదువులో రాణించి, తల్లిదండ్రులపేరుప్రతిష్టలునిలబెట్టాలనికోరుతున్నట్టు వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శశికాంత్ తల్లి నానమ్మ తాతయ్యలు పాల్గొన్నారు.

## యూసిసిఆర్ఐయంయాల్ రాష్ట్ర నాయకులు విజయ్ శర్మ చిత్రపటానికి నివాళులు

ఖానాపూర్నియోజకవర్గం జనసముద్రంన్యూస్,జూలై 15

యూ సిసిఆర్ఐఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయ్ శర్మకు ఉట్నూర్ మండలంలోని ఎన్ ఆర్ నగర్ గ్రామంలో సోమవారం గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ అయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యు సి సి ఆర్ ఐ ఎం ఎల్ రాష్ట్ర నాయకులు విజయ్ శర్మ ఇటీవల కిడ్నీ వ్యాధితో అవస్థలుపడుతూ డయాలిస్ పై ఉంటూ శనివారం మృతి చెందారు.

కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గార్ల సహచర కామ్రేడ్ అమరుడు ప్రాముఖ్యత కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు రాజకీయాలు తెలుసుకొని ఎన్ ఎఫ్ సి ప్రభుత్వకొలువు విడిచిపెట్టి కమ్యూనిస్టు విప్లవ జీవితాన్ని ఎంచుకొని సమ సమాజ స్థాపనక వృత్తి విప్లవకారుడుగా మారాడు. అదిలాబాద్



జిల్లాలోని ఉట్నూర్ జన్నారం కవ్వాల్ ప్రాంతపు భూపోరాటంలో మార్గదర్శిగాఉంటూ పేద ప్రజల సమస్యలపై శ్రమిస్తూ తన జీవితాన్ని పేద ప్రజల కోసం అంకితం చేసిన మహోన్నతమైనవ్యక్తి విజయ్ ఆయన నేర్పిన విప్లవ నైతిక విలువలు ఆచరణ క్రమశిక్షణను మేము ఈ జీవితకాలం అమలు చేసి ఆయన ఆశయ సాధనకై చివరి వరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ జిల్లా కార్యదర్శి నేతవత్ జేల్ సింగ్. నవోదయ తాపీ మేస్త్రి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాంబ్లే గంగాధర్. సిపిఐ జిల్లా కార్యదర్శి ముదుపు ప్రభాకర్ రెడ్డి. సిపిఎం జిల్లా నాయకులు బండి దత్తాత్రేయ. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నందిరామయ్య. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు జే రాజు. ఎం సిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య సురేందర్. మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అత్రం భుజంగరావు. ప్రజా సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ రామారావు.సయ్యద్మహమూద్. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నూతన్ కుమార్. సిపిఎం జిల్లానాయకులుతుడసం భీమ్ రావు చిలక దేవిదాస్. రైతు సంఘం జిల్లా నాయకులు ప్రజాసంఘాల నాయకులు సాయన్న. కుడుప బాపురావు. టీజేఏసీ జిల్లా నాయకులు తిలక్ రావ్ . రైతు కూలీ సంఘం ఉట్నూర్ డివిజన్ నాయకులు కేశవ్ లు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్: దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

జనసముద్రం న్యూస్ జూలై 15 నల్గొండ జిల్లా. దేవరకొండ

35 మంది విద్యార్థులకు విరోచనాలు కడుపునొప్పి విద్యార్థినులను పరామర్శించిన ఆర్డీవో

ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుటడ్ పాయిజన్ విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 310 మంది విద్యార్థులు ఉన్నారు విద్యార్థినులను అల్పాహారంగా పెసర గుగ్గిళ్ళను పెట్టారు కొంతసేపటి తర్వాత బగారా చికెన్ భోజనం పెట్టారు రాత్రి భోజనం తిన్న తర్వాత పాఠశాలలో కొంతమంది బాలికలు కడుపునొప్పితో బాధపడుతూ విరోచనాలు అయ్యాయి అల్పాహారంగా పులిహోర వడ్డించారు తిన్న అనంతరం 35 మంది విద్యార్థినులు తీవ్రమైన కడుపునొప్పి వీరేచనాలతో బాధపడుతుండడంతో ఆందోళన చెందిన టీచర్లు పాఠశాల ఏఎన్ఎం సాయంతో ముదిగొండ





గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు చికిత్స నిమిత్తం పంపించారు ఆయన సూచన మేరకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు కలుషిత అల్పాహారమే అస్వస్థకు కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు కలుషిత అల్పాహారం వల్లే విద్యార్థినులు అస్వస్థకు గురైనట్లు వైద్యులు చెప్పారు సమాచారంఅందుకున్నఆర్డిఓరమణరెడ్డిహుటాహుటి న ఆసుపత్రికి చేరుకొని బాలికలను పరామర్శించారు అలాగే ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు

## మేడికల్ ఏజేన్సీ నిర్వాహకుల పై సిబి సిఐడి విచారణ జరిపించాలి

## ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్




జనసముద్రం న్యూస్ జూలై 15

కరీంనగర్జిల్లాలోని మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులపై సిబి సిఐడి విచారణ జరిపించాలాని డిమాండ్ చేస్తూ ఏఐవైఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ..

ఉత్తర తెలంగాణ జిల్లా అయిన కరీంనగర్ కేంద్రంగా జోరుగా సాగుతున్న మెడిసిన్ దందా , నకీల మెడిసిన్ మందు బిళ్ళల తయారీ ఫార్మసీ కంపనీ యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సన్నిహిత సంబంధాలు ఉండటం మూలంగానే ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకుల మేంటేన్ చేయటం మూలంగానే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని ప్రతిఫలంగానేలకోసారి ముడుపులు ముదుతున్నాయి అన్నారు. ఇదే అదునుగా భావించిన ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు లేని మెడిసిన్ అమ్ముతున్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే షెడ్యూల్హెచ్,హెచ్1 మందు బిళ్ళలను అమ్మటానికి వీల్లేదన్నారు

దేశంలో ఫార్మా రంగానికి ఉత్తర తెలంగాణ జిల్లా అయిన కీలక కేంద్రంగా గుర్తింపు ఉన్నది. డ్రగ్ ఇన్స్పెక్టరల నిర్లక్ష్యం మూలంగానే నకిలీ మందుల తయారీ విక్రయం జరుగుతుందాన్నారు.

ఈ తతాంగం చాలా యేళ్ళుగా డ్రగ్ ఇన్స్పెక్టర్ ల కనుసన్నల్లో జరుగుతుంది.

ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మందు బిళ్ళల ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలును వైద్యానికి దూరం చేస్తూందన్నారు జిల్లా కేంద్రంలో మేడికల్ ఏజేన్సీనిర్వాహకులుసిబిసిఐడివిచారణజరిపించాల న్నారు లేని యేడల అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఫ్ ఆధ్వర్యంలో

ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చారించారు ఈకార్యక్రమంలో సురేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని ఫిర్యాదు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ జూలై 15)

పెద్దెముల్ మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామంలో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని గ్రామస్తులు ఆరోపించారు.సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు,పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా ఇండ్లను కేటాయించారని తెలిపారు.

దీనిపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు ఇందిరమ్మ ఇళు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత



జన సముద్రం న్యూస్,జూలై 15
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం చెన్నాయిపల్లి గ్రామానికి చెందినచింతలసుజాత కుమారుడు చింతల భానుచందర్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకొని చనిపోయడు. ఆయన SBI గవ్వలపల్లి బ్యాంకులో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద సంవత్సరానికి 436 భీమా చేసుకొని ఉండడం వల్ల భీమా రూపాయలు రెండు లక్షలు ఆయన నామినీ అయినటువంటి ఆయన తల్లి చింతల సుజాత గారికి అందజేశారు. బ్యాంకుల లో ఉన్నటువంటి ఇన్సూరెన్స్ పథకాలను అందరూ వినియోగించుకోవాలనిబ్యాంక్మేనేజర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో SBI బ్యాంక్ మేనేజర్ సుధీర్ సార్ మరియు బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ మరియు సి ఎఫ్ ఎల్కౌన్సిలర్స్ ప్రవీణ్ నాగరాజు పాల్గొనడం జరిగింది.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండేశ్వరి ప్రభంజనం

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 15

ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా కలెక్టర్ఆఫీసులోసోమవారంరోజున ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలోమౌలిక వసతులు కల్పించాలని పాఠశాలలకు ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలని

జూనియర్ కాలేజీలలో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని. రెగ్యులర్ ఎంఈఓ, డిఇఓ పోస్టులను భర్తీ చేయాలని సంక్షేమ హాస్టల్ లకు సొంతభవనాలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షురాలు అఖిలాండేశ్వరి జిల్లా నాయకులు కే ప్రభంజనం తెలిపారు




ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు సందీప్, సతీష్ లు పాల్గొన్నారు

## వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు ప్రారంభం




జనసముద్రం న్యూస్ జూలై 15 గంగారం మండలం:

మడగూడ బాలుర ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వాయిస్ ఫర్ చేంజ్ అనే సామాజిక సేవ సంస్థ ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికిభవిష్యత్అవగాహనకొరకు 8.9విద్యార్థుల చే ప్రత్యేక తరగతులు ప్రారంభం అయ్యాయి.బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.విద్యార్థుల భవిష్యత్ ను బంగారు మయం మార్చడానికి చేపట్టిన ఈమహత్తరకార్యక్రమానికిపాఠశాలప్రధానోపాధ్యాయులు దనసరి రాం మూర్తి.వాయిస్ ఫర్ చేంజ్ సంస్థ కో ఆర్డినేటర్ సురేందర్ కౌన్సిలర్ జి.పవన్ కుమార్ మరియుఇతర పాఠశాలల ఉపాధ్యాయులు సంయుత్గంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

8.9తరగతుల్లో చదువుతున్న విద్యార్థుల్లో జీవిత నైపుణ్యాలు.వ్యక్తిత్వ వికాసం విద్యార్థులపై జరిగే హింస.మరియు లైంగిక విద్యం కౌమార దశలో జరిగే మార్పులు ఇంగ్లీష్ భాషపై అవగాహన జీవిత ఎదుగుదలకుఉపయోగపడేవిషయాలపైమార్గదర్శనం.అవగాహనకల్పించేఉద్దేశంతో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ జెజ్జరి లక్ష్మినర్సు. ఉపాధ్యాయులు మోల్కం లక్ష్మినర్సు చుంచ రంజిత్ పిడి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

## జూలపల్లిలో సబ్ పోస్టఆఫీస్ ఏర్పాటు చేయాలని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ కి వినతి

## -నేడు పెద్దపల్లిలో వినతిపత్రం అందించిన అమరగాని ప్రదీప్ కుమాం

జనసముద్రం న్యూస్,జూలై 15 ,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్

పెద్దపల్లి జిల్లాలోని జూలపల్లి మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయించి జూలపల్లి మండల ప్రజల ఇబ్బందులు తొలగించి పోస్టల్ శాఖ ద్వారా అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చేలా జిల్లా పోస్టల్ సూపరిండెంట్ నంద నాయక్ కి జూలపల్లి మాజీ ఎంపీటీసీ, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజున బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు కనకయ్య తో కలిసి ప్రదీప్ కుమార్ వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద నాయక్ మాట్లాడుతూ జూలపల్లిలో సబ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలనీ గతంలోనే స్థానిక ఎంపీటీసీ మమతా ప్రదీప్ విజ్ఞప్తి మేరకు కేంద్ర సమాచార , కమ్యూనికేషన్ల శాఖ తీసుకెళ్లినట్లు గుర్తు చేశారని, ప్రస్తుతం మళ్ళీ కేంద్ర ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లి జూలపల్లిలో సబ్ పోస్టఆఫీస్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని, తప్పకుండా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అమరగాని ప్రదీప్ కుమార్ చెప్పారు.



## వెలిచాల రాజేందర్ రావును మర్యాదపూర్వకంగా

## కలిసిన పిసిసి ప్రధాన కార్యదర్శి రాజేష్



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జూలై 15

కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ను ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాశిపాక రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు రాజేష్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాశిపాక రాజేష్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. పీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి తగిన ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. పదవులకే వన్నె తెచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని రాజేందర్ రావ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఈశ్వర్ గౌడ్ బోనాలమురళి,గడ్డంశ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# సేవకు సముచిత స్థానం దక్కేనా...? - ఆదర్శప్రాయుడికి... ఆధరణ ఏది..!

గోదావరి వరద బాధితులకు సహాయం చేయడంలోనూ, అగ్ని ప్రమాదానికి గరై సర్వం కోల్పోయిన బాధితునికి సాయం చేయడంలోనూ ముందుంటారాయన. ఒక నిరుపేద కుటుంబం గూడు ఏర్పాటు చేసుకోవాలన్నా ముందుగా సాయం కోరేది జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు'నే. చింతూరు డివిజన్లో విద్య, వైద్యం, ఆరోగ్య పరంగా ఏ సాయం కావాలన్నా నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పేద ప్రజలకు అడిగిన వెంటనే సాయమందించే సామాజిక వేత్త, సేవా తత్పరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మహ్మద్ జమాల్ ఖాన్ గురించి 'జన సముద్రం' న్యూస్ ప్రత్యేక కథనం.



**జన సముద్రం న్యూస్, జూలై 15 (భద్రాచలం):** నాయకుడి ప్రథమ కర్తవ్యం ప్రజల కష్టాలను, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం. అందులో ముందు వరుసలో ఉంటారు జమాల్ఖాన్, ఆంధ్రాలోని చింతూరు, విఆరపురం, కూనవరం, ఎటపాక మండలాల్లో జమాల్ ఖాన్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్య పరంగా, ప్రకృతి వైరీత్యాలు సంభవించి సర్వం కోల్పోయిన పేద ప్రజలను ఆదుకోవడంలోనూ ముందుంటారు. ఓ పక్క ఆయుర్వేద వైద్యమందిస్తూ పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపడుతున్న జమాల్ ఖాన్, మరోపక్కతెలుగుదేశంపార్టీతరపున రాజకీయాల్లోనూ చురుగ్గా ఉంటున్నారు. చింతూరులోని శబరి నది వంతెన వెలుగులు నింపేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. డివిజన్లోని పలు గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటికై చేతి పంపులను ఏర్పాటు చేశారు. రైతుల సాగుకు ఉపయోగపడేలా మోటార్లను అందించారు. యువతలో క్రీడా ఆసక్తిని గుర్తించి వారికి క్రీడా సామాగ్రిని అందించి ప్రోత్సహించడంలోనూ ముందుంటారు. ఎంతో మంది అగ్ని ప్రమాద బాధితులకు తిరిగి ఇండ్లు నిర్మించుకునేందుకు ఇంటి సామాగ్రితో అనగా (రేకులు, పైపులు వంటివి) నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకున్నారు. రహదారులు లేని పలు గ్రామాల్లో బిటి రహదారుల ఏర్పాటుకు కృషి చేశారు. పండుగ సమయాల్లో కూడా ఆయా సాంప్రదాయల ప్రకారం కిట్లను అందజేయడం జరుగుతుంది. గత సంవత్సరం విజయవాడలో వరదలు సంభవించిన సమయంలోనూ జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్టు' తరపున నిత్యావసరాలు అందజేయడం జరిగింది. గోదావరి వరదలు సంభవించిన సమయంలో రహదారులు కూడా సక్రమంగా లేని, వాహనాలు వెళ్ళలేని ప్రాంతాలకు తన బృందంతో కలిసి పడవలపై నిత్యావసర సరుకులు తీసుకెళ్ళి అందజేసిన ఘనత డా. జమాల్ ఖాన్ కు ఉంది. జమాల్ ఖాన్ సేవలను గుర్తించిన పలువురు సత్కరించి, పురస్కారాలు సైతం అందజేశారు. పలువురు ప్రజా ప్రతినిధులు ' జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్టు' సందర్శించి ఆయన సేవలను కొనియాడారు.

చింతూరు డివిజన్లో ఎంతో ప్రజాధరణ ఉన్న, ప్రజల కష్టాలను గుర్తించి పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్న మొదటి వ్యక్తి జమాల్ ఖాన్ అని చెప్పవచ్చు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ పట్ల, పార్టీ అధిష్టానం పట్ల ఎనలేని అభిమానం, గౌరవం ఉన్న జమాల్ ఖాన్ ఆ పార్టీ అధిష్ఠానం, కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని కమాల్ ఖాన్ ద్వారా సహాయం పొందిన ఎంతో మంది పేద ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. పదవిలో లేకుంటేనే ఎన్నో సేవలందిస్తున్న జమాల్ ఖాన్ పదవిలో ఉంటే ఇంకా ఈ ప్రాంత ప్రజలకు మరెన్నో సేవలందించే అవకాశంఉంటుందనిఈప్రాంతప్రజలుభావిస్తున్నారు .

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్ పాయిజన్ రామావత్ రమేష్ నాయాక్



**జనసముద్రం న్యూస్ జూలై 15 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ మండలం లో ఉన్న ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయితున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10 గంటలకు పరిస్థితి చేయి దాటడం తోటి వారిని ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తా ఉన్నది విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై స్పందించాలని గత సంవత్సరం సుమారు 50 మంది విద్యార్థులు చనిపోయిన పట్టించుకోని ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి నాణ్యతలేని చికెన్ తినడం వలన విద్యార్థులు అవస్థత గురయ్యారు ప్రభుత్వం నాణ్యత కలిగినటువంటి కూరగాయలు పండ్లు సరఫరా చేసే పరిస్థితిలో లేదా చేతకాదా ప్రభుత్వ సొమ్మును మీరు హెలికాప్టర్లో తిరుగుతూ మీ జల్సాల కోసం వాడే డబ్బులను విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మకం చంద్రమౌళి, బాబా, గణేష్, రవి తదితరులు ఉన్నారు

# ఘనంగా మంత్రి సత్యకుమార్ తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు

## కొత్తపేట సాయిబాబా దేవాలయంలో వృద్ధులకు అనాధలకు అన్నదానం





**ధర్మవరం, జన సముద్రం న్యూస్,జూలై 15 :-** ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల సాయిబాబా దేవాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తనయుడు రిషి అద్వానీ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ ఉన్న వృద్ధులకుఅనాధలకుఅన్నదానకార్యక్రమం నిర్వహించారు.రిషి అద్వాని జన్మదినం సందర్భంగా సాయిబాబా గుడి ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు తొడ్పాటు అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తన తండ్రి సత్యకుమార్ లాగే రిషి అద్వానీ కూడా చాలా ప్రతిభావంతుడని,చాలా చురుకుగా ఉంటాడని అన్నారు. రిషిఅద్వానీనిండునూరేళ్లుఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని,ఉన్నత స్థాయి చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, చంద్రమౌళి,నబిరసూల్,నాగభూషణం,మల్లికార్జున,ప్రవీణ్కుమార్,చెన్నాఆదినారాయణ,గంజి నాగరాజు, మధు,ఓం ప్రకాష్, మహేష్,దామోదర పోరాళ్ల, వరలక్ష్మి, భాను,విజయలక్ష్మి,మంజుల బాయి,జయలక్ష్మి, ప్రదీప్, బండ్లపల్లి రాజా,ఈశ్వర్ నాయక్,బిల్లే చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## జూలై చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు మండలంలో మొక్కలు నాటాలి

**జనసముద్రం న్యూస్ ,జూలై 15,( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )** గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.

ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ



గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు . ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్ లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయంఇందిరమ్మఇండ్లనిర్మాణానికిఉపయోగించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీజనల్వ్యాధులనియంత్రణకుచర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తి జర్గకుండా పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని అన్నారు.



మండలంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో పారిశుధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా పరిశీలించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని,ప్రజలకుపూర్తిస్థాయిలోసీజనల్వ్యాధులను నియంత్రణ పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లకు మనమే ప్రిమియం చెల్లించి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జేజేవై క్రింద బీమా తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా బీమా ఉండేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకుండా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం..జిల్లా ఎస్పీ

## ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తాం జిల్లా ఎస్పీ వి.రత్న






**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, జూలై 15:** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 61 ,ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు.ఇందులో కుటుంబ కలహాలు,భూ సమస్యలు,సైబర్ మోసాలు,ఆస్థి పంపకాలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు,మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక గిరిజన కళాశాలలో ఉన్న విద్యార్థులను మరొక కళాశాలలో విలీనం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి..

## ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకుల డిమాండ్..

**దామరచర్ల మండలం.జులై 15.(జనసముద్రం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజన గురుకుల కళాశాలను విలీనం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇట్టి సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మరియు మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేద గిరిజన విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న విధంగా ఉందన్నారు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి సంవత్సరం సుమారు 250 విద్యార్థినిలు ఉచిత విద్యను కోల్పోవడం జరుగుతుందని ప్రభుత్వము విద్యను ఉచితంగా అందించడం కాకుండా ప్రభుత్వ విద్యను తూట్లు పొడిచేటట్టు నిర్ణయం తీసుకోవడం గిరిజన విద్యార్థుల పట్ల సౌతి తల్లి ప్రేమ చూపడమేనని మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రేటెడ్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల భవనంలో 350 మంది విద్యార్థులు సరిపోయే విధంగా భవనం వున్నా ఈ భవనంలో మురుగుదొడ్లు లేక ఉన్న బాత్రూంలలో పైకప్పు లేక సరైన నీటి సౌకర్యం లేకుండానే విద్యార్థినిలు అనేక ఇబ్బందులతో గురవుతున్నప్పటికీ కనీస మౌలిక




సదుపాయాలు లేకుండానే గిరిజన విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారని ఈ విషయం తెలిసిన అధికారులు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆప్ గ్రేటెడ్ రెసిడెన్షియల్ జూనియర్ గిరిజన కళాశాల విద్యార్థులనుతెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో విలీనం చేసే ప్రక్రియను తీసుకోవడం అంటే గిరిజన విద్యార్థుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్నారనేదిఅర్థమవుతుందన్నారు,ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు,వెనక్కి తీసుకొని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి బలమైన ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో శివ,కార్తీక్,మహేష్,అశోక్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు లిఖితపూర్వక లేఖను పంపిన ఎమ్మెల్యే.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 15 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలంలో గ్రామస్తుల ద్వారా శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కొమ్మర గ్రామంలో అసైన్డ్ భూములను కొంతమంది వ్యక్తులు ఆ గ్రామంలో ఉన్న వివిధ వ్యక్తులకు తారుమారు చేస్తున్నారని ఫిర్యాదులు పై వెంటనే స్పందించిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఏలూరు కలెక్టర్ వారికి లిఖితపూర్వక లేఖను పంపారు ద్వారకాతిరుమల మండలం కొమ్మర్ గ్రామంలో ఎవరైతే ఇలాంటి అసైన్డ్ భూములను తారుమారు వ్యవహారాలకు పాల్పడుతున్నారు దానిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులను చట్ట ప్రకారం శిక్షించాలని అలాంటి వ్యవహారాలకు పాల్పడితే ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కలెక్టర్ నీ కోరారు .



MADDIPATI VENKATA RAJU
MLA
66, GOPALAPURAM ASSEMBLY CONSTITUENCY
E.G. DISTRICT, ANDHRA PRADESH

Nallajerla - 534112
Cell: 96663 33356
Email: vmaddipatti@gmail.com

Lr. No:1526/MLA, GOPALAPURAM/Dated:13th July, 2025

To
The District Collector & Magistrate,
Eluru District,
ELURU.

Respected Madam,

Sub: Request for Enquiry into allegations against the unlawful conversions of Assigned lands in Kommara Village of Dwarakatirumala Mandal, Eluru District – Reg.

*****

I am writing to bring to your kind attention a matter of a concern reported by the local people of Kommara village in Dwarakatirumala Mandal, Eluru District. The villagers have expressed serious grievances regarding the unlawful conversions of Assigned lands in Kommara Village of Dwarakatirumala Mandal.

In light of these complaints, I kindly request you that a departmental enquiry be initiated into the matter and take appropriate disciplinary action against who involved, ensuring that justice is delivered to the affected people.

With Regards,

Yours Sincerely,

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఒంటిమిట్టలో పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు - టిటిడి ఈవో జె. శ్యామలరావు





**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 15**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలనిటిటిడి ఈవోజె.శ్యామలరావుఅధికారులనుఆదేశించారు.టిటిడిపరిపాలనాభవనంలోనికార్యానిర్వాహణాధికారి ఛాంబర్ లో జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి సోమవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్టలో ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శ్రీకోదండరామ స్వామి కల్యాణోత్సవంలోముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు తిరుమల తరహాలో ఒంటిమిట్టలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఒంటిమిట్టలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాదాలుపంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు . ఆలయం వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా జర్మన్ షెడ్స్ ఏర్పాటు చేసి ఆగష్టు మాసం నుండి అన్నప్రసాదాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్, అన్నప్రసాదాల విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్నప్రసాదాల వితరణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వంట సామాగ్రి, అవసరమైన సిబ్బందినిఏర్పాటుచేసుకోవాలనిఅధికారులనుఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**
**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జులై 15:**

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలాసమస్యలనువేగవంతంగాపరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటుల డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ,డిఆర్డీఏ పిడి నర్సయ్య,ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం,రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు,తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా..ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..**

(1)హిందూపురం వైమండలానికి చెందిన బి.ఎం. అరుణ తన కుమారుడు 1వ తరగతి చదువుతున్నది తన బ్యాంకు,పోస్టాఫీసు ఖాతాలో తల్లికి వందనం డబ్బులు జమకాలేదని జమ చేయించాలని కోరి యున్నారు.

(2)గోరంట్ల మండలం బూడిదగడ్డ పల్లి గ్రామానికి



పెద్ద కుల్లాయప్ప తన ఆధీనంలో ఉన్న భూమి హైవే రోడ్డువిస్తరణకుపోయిందనినష్టపరిహారం మంజూరు చేయాలని అభ్యర్థించారు.

(3)ధర్మవరం ఎల్సీకె పురం ఎర్రగుంట వీధికి చెందినఎ.నారాయణతనభూమిఇతరులుఆక్రమించుకొని భూమిలోకి రానివ్వడం లేదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం కార్యక్రమంలో పుట్టపర్తి-93,పెనుకొండ85,ధర్మవరం64,మరియు కదిరి-39 వినతులు మొత్తం 281 అర్జీలు స్వీకరించడంజరిగిందనితెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో పిల్లల భవిష్యత్తు

**- ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత**
**- ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేయాలి**
**- సీపీఐ కుక్కునూరు సమితి డిమాండ్**

**జనసముద్రం న్యూస్ కుక్కునూరు:జులై 15**

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత వేధిస్తుండటంతో పిల్లలకు విద్యా బోధన లేక భవిష్యత్తు అంధకారంలో నెలకొందని సీపీఐ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య స్పష్టం చేశారు.

సోమవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు పాఠశాలల్లో టీచర్ల బదిలీల ప్రక్రియ జరిగి నెలలు కావస్తున్నా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో విద్యాశాఖ మొద్దునిద్రలో ఉందని ఆయన విమర్శించారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా పాఠశాలల్లో టీచర్ల కొరత లేదని కూటమి ప్రభుత్వంలోనే ఇలాంటి దుస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. నెల రోజుల నుంచి టీచర్లు లేకపోవడంతో పిల్లల చదువులు అగమ్యగోచరంగా మారాయని అన్నారు. దీంతోపిల్లలతల్లిదండ్రులుతీవ్రఅందోళనచెందుతున్నారన్నారు. కాగా పలు పాఠశాలల్లో టీచర్లు లేకపోవడంతో విద్యాబోధన కుంటిపడిందని పేర్కొన్నారు. కనీసం పలు



తరగతులకు సిలబస్ కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. అంతేకాకుండా ఏళ్ల తరబడి ఎంఈఓ పోస్టు ఇంచార్జి అధికారితో కొనసాగుతుందని అన్నారు.

కుక్కునూరు మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 78 టీచర్ల పోస్టులతో పాటు రెగ్యులర్ ఎంఈఓ పోస్టుల నియామకం తక్షణమే చేపట్టాలని విద్యాశాఖను లక్ష్మయ్య డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కుక్కునూరు ఎమ్మార్వో రమేశ్ బాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కురాకుల. బాబూరావు, రవ్వా. ఉంగా, రవ్వా. భీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధులను ప్రక్కదారి పట్టిస్తున్న పంచాయతీ కార్యదర్శి

**- ఆ కార్యదర్శి మాకొద్దంటూ నిరసన తెలిపిన గ్రామ ప్రజలు**
**- పీజీఆర్ఎస్ లో వినతిపత్రం అందజేసిన కప్పలబండ గ్రామస్తులు**

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జులై 15 :**

పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీలో గత 4 నెలల నుంచి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించకుండా పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు ఆరోపించారు.సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ పై స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు,వాటర్ మ్యాన్ లు జీతాలు పెట్టమని అడగగా వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పంచాయతీలో నిధులను సర్పంచ్ కు తెలియకుండా తారతమ్యం చేస్తూ



పంచాయతీ సొమ్మును ప్రక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.అలాగే గ్రామమంతా ఏకతాటిపై ఉన్న ప్రజలను గ్రూపు రాజకీయాలు చేస్తూ పలు అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. గ్రామంలో ప్రజలు ఇంటి పన్ను కడితే రసీదులు ఇవ్వకుండా పంపుతున్నారని అన్నారు. అలాగే నీటి కొళాయి మరియు డోర్ నెంబర్ కొరకు సంప్రదిస్తే ప్రభుత్వ రుసుము కంటే పైగా డబ్బు ఇస్తేనే మీకు అన్ని సదుపాయాలు కల్పిస్తానని, లేదంటే ఎవరికైనా చెప్పుకోండి అంటూ ధీమా వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు.కావున కలెక్టర్ సారు వెంటనే స్పందించి మా గ్రామానికి



ఉన్న పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ పై విచారణ జరిపిచర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు.

అనంతరం ఈ పంచాయతీ కార్యదర్శి మాకొద్దు అంటూ నినాదాలు చేస్తూ,వెంటనే ఓ నూతన పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కలెక్టర్ ను విన్నవించారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉమామహేశ్వర్, పిసి.నరసింహులు,శ్రీనివాసులు,నాగేంద్ర,నాగభూషణ,ఎస్.నరసింహులు,కేశప్ప,సుబ్బిరెడ్డి,చంద్రాయప్ప ,తలారి గంగన్న,సీనప్ప, గంగాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల ఆగ్రహం

**- వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా మొద్దునిద్ర వీడని రేవంత్ సర్కార్ ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**
**- అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు**
**-రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది**

**జనసముద్రంన్యూస్,జూలై 15,నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ సర్కార్ మొద్దునిద్ర వీడడం లేదు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,గురుకుల పాఠశాలలో,హాస్టల్స్ నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది అని అన్నారు.ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100



మందివిద్యార్థులుఫుడ్పాయిజన్కుగురిఅయ్యారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరుగారుస్తున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంహయంలో60మందివిద్యార్థులమరణించడం జరిగింది అని తెలిపారు.

పాలనగాలికొదిలేసినేరపూరితనిర్లక్ష్యంతోవిద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్నముఖ్యమంత్రి అని అన్నారు.

విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆయన కోరారు.. రాష్ట్రంలో సంక్షేమరంగం మొత్తం కూడా భ్రష్టు పట్టిపోయిందని విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో ఉన్నటువంటి గురుకుల, ఆశ్రమ , వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని రకాల విద్యాసంస్థలలో కనీస పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థులపరిస్థితి అగమ్య గోచారంగా తయారైందని ఆయన అన్నారు.

గతంలోజరిగినటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో మరల విద్యా సంవత్సరంప్రారంభంకావడంవల్లఇలాంటిసంఘటనలుజరుగుతున్నాయనిఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులుకనీసంఆశ్రమ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించకపోవడంతో ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని ఆయన ఆరోపించారు.






# మైసమ్మ జాతర ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ కమిటీ

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూలై 15**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బోక్కలగుట్ట సమీపంలో గల గాంధారి మైసమ్మ జాతర ఈనెల 20 న ఆదివారం రోజున నిర్వహించడం జరుగనుంది. జాతరకు సంబంధించిన ఏర్పాట్లలో ఆలయ కమిటీ సభ్యులు నిమగ్నమై ఉన్నారు.

క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆలయ కమిటీని సంప్రదించగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా త్రాగు నీరు,వాహనాల పార్కింగ్,బారికేడ్ల నిర్మాణం,పారిశు ద్ధ్య పనులు,తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. అత్యంత వైభవంగా నిర్వహించే గాంధారి మైసమ్మ జాతర 2004 సంవత్సరం నుండి దినదినాభివృద్ధి చెంది కోరిన కోరికలు తీర్చే మైసమ్మ తల్లిగా అవతరించింది ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే మైసమ్మ బోనాల జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు జాతరకునాయకులుహంగుఆర్భాటాలతోహాజరవుతారు,కానీప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదని జాతర నిర్వాహకులు ఆవేదన





వ్యక్తం చేస్తున్నారు.గాంధారి మైసమ్మ దేవాలయాన్ని ప్రభుత్వం దేవదాయ శాఖ అధీనంలోకి తీసుకొని మరింతఅభివృద్ధిచేసిభక్తులకుఅన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

దేవాలయానికి ఆదాయం కొబ్బరికాయలు పూజ సామాగ్రి వాహన పూజ తదితర వాటికి టెండర్ ప్రక్రియ ద్వారా సుమారు మూడు లక్షల అరవై వేలు, హుండీ ద్వారా సుమారు ఏడు నుంచి ఎనిమిది లక్షల ఆదాయం వస్తుందని జాతర ఖర్చులు పోను 2024 సంవత్సరం మూడు లక్షల యాభై వేల రూపాయల మిగులును బ్యాంకులో ఖాతాలో జమ చేసినట్లు వివరించారు.ఈనెల 20వ తేదీ ఆదివారం రోజున బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం వరకు పారదర్శకంగా ప్రతి సంవత్సరం టెండర్లను ఆహ్వానించి టెండర్ అప్పచెప్పే ఆలయ కమిటీ సభ్యులు ఈసారి టెండర్ ప్రక్రియ నిర్వహించ కుండానే నడిపించడం గమనార్హం.

# ధర్మవరం చేనేత పట్టు చీరకు జాతీయ గుర్తింపు

## వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ 2024 అవార్డును అందుకున్న మంత్రి సవితమ్మ,జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జూలై 15:**

భారత దేశ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చేనేత పట్టు చీర 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్) కార్యక్రమం క్రింద ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపికైంది.

ఈ గౌరవం ధర్మవరం పట్టు చీరల ప్రత్యేకతను, నైపుణ్య సంపదను దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపుచేసే దిశగా కీలకంగా మారనుంది.

ఈ సందర్భంగా సోమవారం న్యూ ఢిల్లీ భారత్ మండపంలోఏర్పాటుచేసినఅవార్డు ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత,జౌళి శాఖా మంత్రి సవితమ్మ,జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఈ అవార్డులు వాణిజ్య రంగానికే కాకుండా,స్థానిక పరిశ్రమలకు విశేష ప్రోత్సాహం కలిగిస్తున్నాయన్నారు.ఇది కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే కాకుండా,భారతదేశ భవిష్యత్తుకు ఒక సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్‌కు లభించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వకధన్యవాదాలుఅని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఒడి ఒపీ అవార్డుకు ధర్మవరం చేనేత పట్టు చీరలతో పాటు,కాకినాడ జిల్లా పెద్దాపురం శిల్క్,బాపట్ల జిల్లా చీరాల శిల్క్ చీరలు, తిరుపతి జిల్లా వెంకటగిరి చీరలు కూడా ఎంపికయ్యాయి. ఈ ఎంపిక ద్వారా రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తుల విలువ మరింతగా పెరిగే అవకాశం కలుగుతుంది.జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్ మాట్లాడుతూ..ధర్మవరంచేనేతకార్మికుల నైపుణ్యానికి, పట్టుదలకు ఇది గౌరవ సూచికని,ఈ అవార్డు వల్ల ధర్మవరం చేనేత రంగానికి మరిన్ని కొత్త అవకాశాలు వస్తాయన్నారు.మార్కెట్, ఉపాధి అవకాశాలు మరింతపెరగడానికి,అంతర్జాతీయగుర్తింపు సాధించే మార్గంలో ఇది ఒక మైలురాయి అవుతుందన్నారు. ధర్మవరం చేనేత పట్టు చీరలకు ఈ గౌరవం దక్కినందుకు జిల్లా ప్రజలకు,చేనేత కార్మికులకు వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త,కేంద్ర సహాయ వాణిజ్య,పరిశ్రమల శాఖా మంత్రి జితిన్ ప్రసాద, తదితరులు పాల్గొన్నారు.




# సుపరిపాలనలో తొలి(4.1) అడుగు కార్యక్రమంలో తిరిగిన మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి

**- సంవత్సరకాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు & సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించిన మంత్రి మేనల్లుడు**

**సంబేపల్లి జనసముద్ర న్యూస్ ,జులై 15**

దుద్యాల గ్రామం, వడ్డేపల్లి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరిగిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నంరెడ్డి మౌర్యరెడ్డి కి గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. తర్వాత గ్రామంలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధిచేసినపనుల గురించి ప్రజలకు తెలియజేశారు..



ఈ కార్యక్రమంలో సంబేపల్లి మరియు దుద్యాల గ్రామ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు...

# ఎమ్మార్వో కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు.



**జనసముద్ర న్యూస్ ,జులై 15**

ద్వారకాతిరుమలమండలంఎమ్మార్వోవారి తండ్రి ఇటీవలే స్వర్గస్తులయ్యారు సోమవారం నాడు వారి స్వగ్రామం నందు ఎమ్మార్వో ని పరామర్శించిన ద్వారకాతిరుమల మండలఅధ్యక్షుడులంకసత్యనారాయణఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల సొసైటీ చైర్మన పోలిన శ్రీనివాసరావు, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మటమర్తి రూపేష్ కుమార్ , ద్వారకాతిరుమల సీనియర్ నాయకులు ఇమ్మడి రత్నాజీ, గువ్వలమావుళ్ళు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రహదారుల పరిస్థితి పై కలెక్టర్ తో చింతలపూడి శాసన సభ్యులు సమీక్షా.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 1 5**

చింతలపూడి రహదారుల దుస్థితి ని మెరుగు పరచలసిందిగా చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ జిల్లా కలెక్టర్ మతి వెట్రి సెల్వి కోరారు, ఈ మేరకు కలెక్టర్ ర్&బి అధికారులతో పరిస్థితి ని సమీక్షించారు,చింతలపూడి-గురుబట్లగూడెంరోడ్ల నిర్మాణ పనులు,ఆగష్టు రెండవవారంలో రు. 4 కోట్ల వ్యయం తో,లింగపాలెం - పుప్పాలవారిగూడెం రహదారి ని కూడా రు. 1.50 లక్షల వ్యయం తో , ఏలూరుజంగారెడ్డిగూడెంరహదారులుతాత్కాలికమరమ్మత్తులు చేపట్టాలని, చింతలపూడి - ఏలూరు, మరియు ఏలూరుజంగారెడ్డిగూడెంరోడ్లుతాత్కాలికంగామరమ్మత్తులు చేపట్టాలని, చింతలపూడి - మేడిశెట్టివారిపాలెం రోడ్ల నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ వారు ర్&బి అధికారులను ఆదేశించారు. ఆడమిల్లి లో రు. 20 లక్షల వ్యయం తో వంతెన కూలిపోయిన కారణం గా



డైవర్షన్ పనులను మరో రెండు రోజుల్లో చేపట్టానున్నట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల పరిస్థితులను జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేసి నిధుల మంజూరు కు కృషి చేస్తానని కలెక్టర్ వివరించారు.

# మర్రిగూడెం లో యూరియా సోసిటీ కేంద్రం ప్రారంభం

## మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు మంజూరు




**జనసముద్రం న్యూస్ జూలై 15:**

గంగారం మండలం మర్రి గూడెం గ్రామంలో యూరియాసొసైటీ కేంద్రం ప్రారంభం కానుంది.మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క కు గంగారం కొత్తగుడ రెండు మండలాలు అంటే రెండు కళ్ళ లాంటివి అని ఇక్కడ రైతులు పూర్తిగా మొక్క జొన్న పైన ఆధారపడి వ్యవసాయం చేస్తారని ఈ ప్రాంత రైతులు కష్టాలు తెలిసిన అక్క గా రైతుల కష్టాలను శాశ్వతంగా పరిస్కరి చాలని దృఢ సంకల్పంతో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి యూరియా తీసుకోవాల్సిన అవసరం లేకుండా మర్రిగూడెంలో యూరియా సొసైటీ కేంద్రం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.16/07/2025 బుధవారం రోజున ఉదయం 8గం.అవసరాలకు అనుగుణంగా యూరియా ఉంటుందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు

ఈ కార్యక్రమంలో గంగారం మండల ఏవో వేణు యాదవ్ మాజీ ఎంపిపి సరోజన జగ్గారావు.మాజీ జడ్పీటిసి రమ సురేష్ గుండగని శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**జనసముద్రం న్యూస్ జూలై 15:**



గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ పట్టణంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని సామ పూలక్క నగర్ కాలనీలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన శాంతుల ఏలుమలై 50 సంవత్సరాలు, 12 జూలై శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. దహన సంస్కరణలు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి కాలనీ పెద్దమనిషి కుక్కమూడి యాకన్న సేవా దృక్పథంతో బాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ యాకన్న తన వంతు ఆర్థిక సహాయం చేసి కాలనీ వాసుల సహాయంతో చందాలు వేసుకొని దహన సంస్కరణలు పూర్తి చేశారు. మృతుడికి భార్య సరస్వతి, కూతురు రమ్య, ఇద్దరు కుమారులు తమిళ్ సెల్వం, మునప్ప సంతానం కలరు. రెక్కాడితే డొక్కాడని ఈ నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కుక్కమూడి యాకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram